మరిన్ని కథనాల
కోసం
యూట్యూబ్‌లో
ప్రసారమవుతున్న
మీ
SREECHAKRA
NewsTVని
వీక్షించవచ్చు.
ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

విలేకరులు కావలెను
శ్రీచక్ర
ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని
అన్ని జిల్లాలు, తాలుకా, మండలాల్లో శ్రీచక్ర తెలుగు దినపత్రికలో
SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను.
జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం..
ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509

సంపుటి 10 | సంచిక 85 | కర్నూలు | శుక్రవారం 18 ఏప్రిల్ 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

## మోడీ పర్యటనతో ఏర్పాట్లలో ప్రభుత్వం

### మే 2న పనుల పునఃప్రారంభానికి రానున్న ప్రధాని



అమరావతి,ఏప్రిల్17(శ్రీచక్ర) రాజధాని అమరావతి నిర్మాణాల పునఃప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ఖరారైంది. మే 2న సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులను ప్రధాని ప్రారంభించనున్నారు. పునఃప్రారంభోత్సవ కార్యక్రమం కోసం సచివాలయం వెనక బహిరంగ సభ వేదికను ఏపీ సర్కారు ఎంపిక చేసింది. ఇందుకోసం ఇప్పటికే ప్రభుత్వం ఏర్పాట్లు ప్రారంభించింది. ప్రధాని పర్యటన ఏర్పాట్ల కోసం మంత్రుల కమిటీ-ని ప్రభుత్వం నియమించింది. మరోవైపు భద్రతా ఏర్పాట్లను ఎస్పీజీ బృందం పర్యవేక్షిస్తోంది. రాజధాని నిర్మాణాల పునఃప్రారంభోత్సవ కార్యక్రమంకు 5 లక్షల మంది హాజరవుతారనే అంచనాతో ప్రభుత్వం ఏర్పాట్లు- చేస్తోంది. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి ప్రజలు హాజరయ్యేలా కార్యాచరణ రూపొందించారు. ప్రముఖులు, ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకునేలా 9 రహదారులను గుర్తించామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. రహదారులపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని వెల్లడించారు.

## ఎస్వీ గోశాలపై బురదజల్లే యత్నం

### భూమన తీరుపై మండిపడ్డ టిడిపి ఎమ్మెల్యేలు

తిరుపతి,ఏప్రిల్17(శ్రీచక్ర) ఎస్వీ గోశాలపై వైకాపా నేతల ఆరోపణలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు- ఉన్నాయని కూటమి నేతలు విమర్శించారు. వైకాపా హయాంలో తితిదేలో ఎన్నో అక్రమాలు జరిగాయన్నారు. తిరుపతిలోని ఎస్వీ గోశాలలో కూటమి ప్రజాప్రతినిధులు పర్యటించారు. ఎమ్మెల్యేలు పులివర్తి నాని, ఆరణి శ్రీనివాసులు, బొజ్జల సుధీర్‌రెడ్డి, తితిదే సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి తదితరులు వెళ్లారు. గోశాలకు వెళ్తామని వైకాపా మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి.. మరోవైపు కూటమి నేతలు పరస్పరం సవాళ్లు విసురుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పోలీసులు కల్పించుకుని భారీ సంఖ్యలో కార్యకర్తలు లేకుండా కేవలం గన్‌మెన్లు, వ్యక్తిగత భద్రతా సిబ్బందితోనే వెళ్లాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ క్రమంలో కూటమి నేతలు అక్కడికి వెళ్లారు. మరోవైపు భూమన కరుణాకర్‌రెడ్డి పెద్ద ఎత్తున వైకాపా కార్యకర్తలతో బయల్దేరడంతో ఇంటివద్దే ఆయన్ను పోలీసులు అడ్డుకున్నారు. ఎస్వీ గోశాలపై కూటమి నేతలు, వైకాపా మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి పరస్పర సవాళ్లతో తిరుపతిలో రాజకీయం వేడెక్కింది. గురువారం ఉదయం గోశాల వద్దకు కూటమి ఎమ్మెల్యేలు పులివర్తి నాని, బొజ్జల సుధీర్‌రెడ్డి, ఆరణి శ్రీనివాసులతో పాటు- తితిదే సభ్యుడు భాను ప్రకాశ్‌రెడ్డి తదితరులు వెళ్లారు. అనంతరం అక్కడి నుంచే భూమన కరుణాకర్‌రెడ్డికి వారు ఫోన్ చేశారు. అసత్య ఆరోపణలు చేయడం కాదని.. క్షేత్రస్థాయికి రావాలని కోరారు. ఎమ్మెల్యేలు పులివర్తి నాని, బొజ్జల సుధీర్‌రెడ్డి, కలికిరి మురళీమోహన్ భూమనకు ఫోన్ చేశారు. పోలీసులు సూచనల మేరకు ఐదుగురితో రావాలని ఆయన్ను కోరారు. ఎమ్మెల్యేల ఫోన్ నేపథ్యంలో గోశాలకు వస్తానని భూమన తెలిపారు. ఈ నేపథ్యంలో అక్కడ భారీగా పోలీసులు మోహరించారు.

## ఎస్సీ వర్గీకరణపై ఎపి ప్రభుత్వం ఆర్డినెన్స్

### సిఎస్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన మందకృష్ణ

అమరావతి,ఏప్రిల్17(శ్రీచక్ర) చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం గురువారం ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. బుధవారం ఈ బిల్లు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోదం పొందింది. దీంతో గురువారం రోజు న్యాయ శాఖ ఆర్డినెన్స్ నెం 2 ఆఫ్ 2025 జారీ చేసింది. ఈ మేరకు న్యాయ శాఖ సెక్రటరీ గొట్టపు ప్రతిభాదేవి ఉత్తర్వులు జారీ చేశారు. మరోపైపు ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గురువారం సచివాలయంలో ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయనంద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఎటువంటి ఆటంకాలు లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయనంద్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అలాగే సీఏంవో కార్యాలయంలో..సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ రవిచంద్ర, సిఎం సెక్రటరీ పీఎస్ ప్రద్యుమ్నతోపాటు- ముఖ్యమంత్రి అడిషనల్ సెక్రటరీ ఏవీ రాజమౌళితో మంద కృష్ణ మాదిగ భేటీ- అయ్యారు.

# యంగ్ గ్లోబల్ లీడర్‌గా రామ్మోహన్ నాయుడు

### తెలుగువారికి గర్వకారణమంటూ చంద్రబాబు అభినందన



అమరావతి,ఏప్రిల్17(శ్రీచక్ర) దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా ఈ ఏడాది యంగ్ గ్లోబల్ లీడర్‌గా కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. గురువారం తన ఎక్స్ ఖాతా వేదికగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు మన దేశానికి.. మరి ముఖ్యంగా మన తెలుగు జాతికి గర్వ కారణమని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సేవను అంకిత భావంతో చేస్తున్నారంటూ రామ్మోహన్ నాయుడుపై ఆయన ప్రశంసల జల్లు కురిపించారు. ఇది దేశంలోని యూవతకు స్ఫూర్తినిస్తుందన్నారు. మన రాష్ట్రంతోపాటు- దేశ పురోగతికి కృషి చేస్తూ.. ప్రపంచ వేదికపై భారత్ స్వరాన్ని వినిపిస్తూ.. ఆయన నిరంతరం విజయాలను సాధించాలని కోరుకొంటు-న్నట్లు- సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఈ ఏడాది జనవరిలో యూరప్‌లోని దావోస్ వేదికగా ప్రపంచ ఆర్థిక సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఆంధప్రదేశ్ ప్రభుత్వం తరపున సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేశ్, టీ-జీ భరత్ తదితరులు హాజరయ్యారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నుంచి పలువురు కేంద్రమంత్రులు సైతం వెళ్లారు. వారిలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉన్నారు. అయితే ఈ ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీగా పెట్టు-బడులు వచ్చాయి.

# రెండోరోజూ వక్ఫ్ చట్టంపై కొనసాగిన విచారణ

### చట్టసవరణకు ముందు అనేక చర్చలు జరిగాయి

### పూర్తి వివరాలు అందించేందుకు వారం సమయం కోరిన ప్రభుత్వం




న్యూఢిల్లీ,ఏప్రిల్17(శ్రీచక్ర) పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ.. దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం విచారణ చేపట్టింది. అందులోభాగంగా సుప్రీంకోర్టులో వాదనలు ప్రారంభమైనాయి. అయితే వక్ఫ్ చట్టంలోని కొన్ని అంశాలపై స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇస్తామని బుధవారం సిజెఐ ధర్మాసనం స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్రం ప్రభుత్వం తరపున ఎస్ జి తుషార్ మెహతా వాదిస్తున్నారు. ఆ క్రమంలో కొన్ని సెక్షన్లను మాత్రమే చదివి నిర్ణయం తీసుకోవద్దని ఆయన ధర్మాసనాన్ని కోరారు. ఈ విషయంలో అనేక సవరణలు,కమిటీల ఏర్పాట్లు-,లక్షల సంఖ్యలో అభ్యర్థనలు ఉన్నాయని గుర్తు చేశారు. గ్రామాలకు గ్రామాలను వక్ఫ్ ఆస్తులుగానూ, వ్యక్తిగత ఆస్తులను తీసుకున్నారని వివరించారు. ఇది ప్రజలపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గానీ స్టే ఇవ్వడం కఠినమైన నిర్ణయం అని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దయచేసి తనకు ఒక వారం సమయం ఇవ్వాలని ధర్మాసనాన్ని కోరారు. అలాగే తన వాదనలతో పాటు- డాక్యుమెంట్లను సమర్పించడానికి సైతం అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. ఆ వెంటనే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ స్పందిస్తూ.. మేము పరిస్థితి మారిపోవాలని కోరుకోవడం లేదన్నారు. ఐదేళ్ల వరకు ప్రొవిజన్స్ ఉన్నాయని తమకు తెలుసునని స్పష్టం చేశారు... వాటిని తాము స్టే చేయడం లేదని స్పష్టం చేశారు. చీఫ్ జస్టిస్ వ్యాఖ్యలపై ఎస్ జీ తుషార్ మెహతా స్పందిస్తూ.. దయ చేసి తమ వాదనను వినాలని కోరారు. ఒక వారం రోజుల్లో ఎలాంటి మా ర్పు ఉండదని పేర్కొన్నారు. అలాగే తాము ఎలాంటి నియామకాలు చేయమని ధర్మాసనానికి విన్న వించారు. ఇంతలో చీఫ్ జస్టిస్ జోక్యం చేసుకొని .. తదుపరి విచారణ వరకు ఎలాంటి మార్పులు వద్దన్నారు. దీంతో ఎస్ జీ తుషార్ మెహతా స్పందిస్తూ.. ఏ రాష్ట్రం అయినా.. నియామ కాలు చేస్తే.. అవి చట్టబద్ధమైనవిగా పరిగణించకూడదన్నారు. తాను ఈ ప్రకటన చేస్తున్నట్లు- ఆయన స్పష్టం చేశారు. దీంతో కౌంటర్ దాఖలు చేయడానికి సుప్రీంకోర్టు ధర్మాసనం వారం రోజులు సమయం ఇచ్చింది. అలానే తదుపరి విచారణ తేదీ వరకు ఎలాంటి నియామకాలు జరగకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇక తదుపరి విచారణ తేదీ వరకు.. యూజర్ వై వక్ఫ్‌గా పర్కొన్నవాటితో పాటు నోటిఫికేన్ ద్వారా రిజిస్టర్ చేయబడినవి.. డీ నోటిఫై చేయకూడదంటూ సుప్రీం కోర్టు ఆదేశించింది. మరోవైపు.. అంత వరకు వక్ఫ్ ఆస్తుల్లో ఎటు-వంటి మార్పులు చేయవద్దని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వర్క్ బోర్డులో ఎటు-వంటి నూతన నియామకాలు చేయొద్దని సూచించింది. ఇక వక్ఫ్ సవరణ చట్టంపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. పిటిషనర్లు లేవనెత్తిన అంశాలపై వారం రోజుల్లో వివరణాత్మక సమాధానం ఇవ్వాలని కేంద్రానికి సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

## పోక్సో కేసుల్లో 20శాతంమంది మైనర్లే

### హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి



విశాఖపట్టణం,ఏప్రిల్17(శ్రీచక్ర) : ప్రేమ అనే ముసుగులో యువత బలైపోతున్నారని.. ఆవేశంలో చేసిన తప్పులకు జైలుపాలు అవుతున్నారని ఏపీ హోంమంత్రి అనిత అన్నారు. విశాఖలో 'మహిళా రక్షణకు కలసికట్టుగా' అనే కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. పోక్సో కేసుల్లో 20 శాతం మంది నిందితులు 20 ఏళ్ల లోపు వాళ్లే ఉంటు-న్నారన్నారు. 18 ఏళ్లలోపు వాళ్లు 60 శాతం మంది ఉంటు-న్నారని చెప్పారు. అన్ని విద్యాలయాల్లో పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వీయ క్రమశిక్షణ ఒక సబ్జెక్ట్‌గా పాఠాల్లో చేర్చుతామని మంత్రి వివరించారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో 'మహిళా రక్షణకు కలసికట్టు-గా' కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. వంద సంవత్సరాల జీవితం కోసం యువత ఆలోచన చేయాలి. స్వీయ నియంత్రణ అందరూ అలవాటు- చేసుకోవాలి. మన కోసం నిరంతరం కష్టపడుతున్న తల్లిదండ్రుల కోసం ఒక్క క్షణం ఆలోచించాలి. యువత భవిష్యత్తును గంజాయి నాశనం చేస్తుంది. యువత.. జీవితాలను ఇబ్బందుల పాలు చేసుకోవద్దని అనిత సూచించారు.

## ఐఎండీ అలర్ట్.. ఈ రాష్ట్రాల్లో ఏప్రిల్ 19 వరకు భారీ వర్షాలు

దేశంలో వాతావరణ పరిస్థితుల్లో ఆకస్మికంగా మార్పులు వచ్చాయి. ఈ క్రమంలో ఉత్తర ప్రాంతాలైన ఢిల్లీ ఎన్‌సీఆర్, హర్యానా, పంజాబ్, గుజరాత్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఎండలు దంచి కొడుతున్నాయి. మరోవైపు దక్షిణ భారతదేశంలోని తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, కారైకల్, కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం, రాయలసీమ, తెలంగాణ, కర్ణాటకతో సహా అనేక దక్షిణాది రాష్ట్రాల్లో రాబోయే 3 రోజులు ఉరుములతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని ఎఓఆ అంచనా వేసింది. కొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులు కూడా వీచే అవకాశం ఉందని వెల్లడించింది.ఇదే సమయంలో తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లో తీవ్ర వర్షాలు కురియనున్నట్లు వెదర్ రిపోర్ట్ తెలిపింది. ఏప్రిల్ 17న బీహార్, అస్సాం, మేఘాలయ, పశ్చిమ బెంగాల్‌లోని గంగా నది ప్రాంతంలో బలమైన గాలులు (గంటకు 50?60 కి.మీ. వేగంతో) వీచే అవకాశం ఉందన్నారు. ఇదే సమయంలో అరుణాచల్ ప్రదేశ్‌కు ఏప్రిల్ 20 నుంచి 22 వరకు నిరంతర వర్షాలు ఉంటాయని వెదర్ రిపోర్ట్ వెల్లడించింది.రాజధాని ప్రాంతాల్లో..భారత వాతావరణ శాఖ (ఎఓఆ) ప్రకారం, ఏప్రిల్ 17 నుంచి 19 వరకు పశ్చిమ, తూర్పు రాజస్థాన్‌లో వేడిగాలులు వీచే అవకాశం ఉంది. ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో, గురువారం 40లీఅ (గరిష్టంగా), కనిష్టంగా 25లీఅ ఉష్ణోగ్రతలు కొనసాగుతాయని అంచనా వేశారు.

## బోరుగడ్డ అనిల్‌కు గట్టి షాక్

అమరావతి, ఏప్రిల్ 17(శ్రీచక్ర) : నకిలీ మెడికల్ సర్టిఫికేట్ సమర్పించి మధ్యంతర బెయిల్ పొందిన వైసీపీ కార్యకర్త, రౌడీ షీటర్ బోరుగడ్డ అనిల్‌కు ఏపీ హైకోర్టు గట్టి షాక్ ఇచ్చింది. అతడి తల్లి అనారోగ్యంతో ఉన్నట్లు ఇచ్చిన సర్టిఫికేట్‌పై రాత, సంతకం తనది కాదని లలితా సూపర్ స్పెషాల్టీ హాస్పటల్ వైద్యులు డాక్టర్ పివి రాఘవ శర్మ ఇప్పటికే స్పష్టం చేశారు. అయితే పోలీసులకు వైద్యుడు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను బోరుగడ్డ అనిల్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.ఈ నేపథ్యంలో డాక్టర్ రాఘవశర్మ వాంగ్మూలాన్ని ఓ జ్యుడిషియల్ ఫస్ట్ క్లస్ మేజిస్ట్రేట్‌తో రికార్డు చేయించి తమకు పంపాలని గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తిని ఏపీ హైకోర్టు గురువారం ఆదేశించింది. అయితే ఇప్పటికే రికార్డు చేసి కోర్టు ముందుకు తెచ్చిన వైద్యుడి వాంగ్మూలం రికార్డును గుంటూరు జిల్లా ప్రదాన న్యాయమూర్తికి పంపాలని రిజిస్ట్రీని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది.ఇక పిటిషనర్ బెయిల్ పిటిషన్‌పై విచారణ నిర్ణయాన్ని వెల్లడించాలని బోరుగడ్డ అనిల్ తరుపు న్యాయవాది హైకోర్టును అభ్యర్థించారు. అయితే ఈ అభ్యర్ధనను హైకోర్టు నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. ఈ నకిలీ సర్టిఫికేట్ వ్యవహారంలో నిజానిజాలు తేలిన తర్వాతే బెయిల్ పిటిషన్‌పై విచారణ చేపడతామని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. ఆ క్రమంలో ఈ కేసు విచారణను రెండు వారాల పాటు వాయిదా వేస్తున్నట్లు న్యాయమూర్తి ప్రకటించారు.ఇక బోరుగడ్డ అనిల్.. తన తల్లి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ చెన్నై అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారంటూ గతంలో హైకోర్టుకు వెల్లడించిన సంగతి తెలిసిందే. దీంతో బెయిల్ కోసం నకిలీ మెడికల్ సర్టిఫికేట్ సమర్పించి మధ్యంతర బెయిల్ పొడిగించుకున్నట్లు బోరుగడ్డ అనిల్‌పై ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆ క్రమంలో తాను ఎలాంటి సర్టిఫికేట్ ఇవ్వలేదని లలితా సూపర్ స్పెషాల్టీ హస్పటల్ వైద్యులు డాక్టర్ పివి రాఘవశర్మ వెల్లడించారు. ఇక బోరుగడ్డ అనిల్‌పై కోర్టు దిక్కార చర్యలు ప్రారంభించాలంటూ అనుబంధ పిటిషన్‌ను ఏపీ హైకోర్టులో పోలీసులు తాజాగా దాఖలు చేశారు.



## సంపాదకీయం

# గవర్నర్ వ్యవస్థ రద్దు కోసం పోరాడాలి !

సుప్రీం కోర్టు ఇటీవల అనేక చారిత్రక తీర్పులను వెలువరిస్తోంది. అనేక విషయాల్లో మార్గనిరద్దేశనం చేస్తోంది. ఇవన్నీ కూడా పాలకులకు కనువిప్పు కావాలి. రాజకీయ నాయకులపై కేసులు కావచ్చు..వారి ఆస్తులు కావచ్చు..గవర్నర్ వ్యవస్థ కావచ్చు..ఇలా అనేక త చారిత్రక తీర్పులు వస్తున్నాయి. ఇకపోతేగవర్నర్ వ్యవస్థ ఆరోవేలు లాంటిది. దానితో ఆడుకోవడం రాజకీయ నాయకులకు అవసరం. అందుకే గవర్నర్ వ్యవస్థను ఎత్తేయలేకపోతున్నారు. దేశంలో ఈ వ్యవస్థ వల్ల ఏటా వేలకోట్లు దుర్వినియోగం అవుతున్నాయి. రాజకీయ పాచికలు ఆడేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఉపయోగించు కుంటోంది తప్ప ప్రజలకు నేరుగా ఉపయోగం లేదు. అంతేకుండా రాష్ట్రాల్లో అనవసర అధికార కేంద్రంగా మారింది. దీనిని ఎత్తేయాలని ఎన్టీఆర్ సహా అందరూ డిమాండ్ చేసినవారే. కానీ వినేదెవ్వరు... వినిపించేదెవ్వరు అన్న చందంగా ఇప్పుడు పరిస్థితి తయారయ్యింది. గవర్నర్ పోస్టు లేకుండా ప్రభుత్వం నడుస్తుంది. కానీ దీనివల్ల ఉపయోగం లేదని తెలిసినా కొనసాగిస్తున్నారు. తమ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ఉపయోగిస్తున్నారు. అధికారంలో కాంగ్రెస్, ఉన్నా, ఇప్పుడు బిజెపి ఉన్నా ఒరిగిందేమీ లేదు. అందుకే దివంగత ఎన్టీఆర్ దీని రద్దు కోసం ఆనాడు గట్టిగానే డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులు కూడా ఇవే డిమాండ్ చేస్తున్నారు. అయితే కాంగ్రెస్, బిజెపిలు మాత్రం రోరు మెదపడం లేదు. ఇటీవల తమిళనాడు వ్యవహారం తీసుకుంటే ఎంత రచ్చయ్యిందో చూశాం. గతంలో బెంగాల్లోనూ, కేరలలోనూ ఇదే తరహా రాజకీయాలు నడిపారు. తెలంగాణ గవర్నర్‌గా ఉన్న తమిళిసై సైతం ఇదే తరహాలో వ్యవహరించింది.కేరళ, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, తెలంగాణ వంటి పలు రాష్ట్రాల గవర్నర్లు కేంద్ర ప్రభుత్వ తాబేదార్లు గా వ్యవహరించిన సంగతి తెలిసిందే. గవర్నర్ల వైఖరిని వ్యతిరేకిస్తూ కేరళ ప్రభుత్వం న్యాయపోరాటం చేస్తోంది. కేరళ ప్రభుత్వం లేవనెత్తిన అంశాల ప్రాధాన్యతను, ఔచిత్యాన్ని ఈ తీర్పు నొక్కిచెప్పింది. కేరళ మాజీ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన పలు బిల్లులను నిలిపివేసిన సంగతి తెలిసిందే. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి. ఇటీవల సుప్రీంతో చివాట్లు తిన్నారు. అంతేగాకుండా ఆయన ప్రమేయం లేకుండానే బిల్లులను పాస్ చేస్తున్నట్లు సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పింది. అనేక చారిత్రాత్మక తీర్పులను వెలువరిస్తున్న సుప్రీంకోర్టు...మరో చారిత్రాత్మక తీర్పుతో తమిళనాడు గవర్నర్ చెంపచెల్లుమనిపించింది. గవర్నర్ల మితిమీరిన నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పు...బిజెపి కాంగ్రెస్‌లకు కనువిప్పుకావాలి. కాంగ్రెస్ కాలం నుంచే గవర్నర్ వ్యవస్థను రాజకీయపునరావాస కేంద్రాలుగా మార్చుకుంది. బిజెపి కూడా దానిని కొనసాగించింది. తమిళనాడు గవర్నర్ రవి అనుసరించిన తీరుపై సుప్రీం తీర్పు రాజ్యాంగ వ్యవస్థను బలోపేతం చేసేదిగా ఈ తీర్పు... సహజంగానే డిఎంకె ప్రభుత్వానికి భారీ విజయంగా చూడాలి.. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఫెడరలిజం బలోపేతానికి జరుగుతున్న పోరాటానికొక ఊతం. రాష్ట్ర ప్రభుత్వాల హక్కులకో రక్షణ కవచం. ఈ తీర్పు ఒక్క తమిళనాడుకు మాత్రమే పరిమితమైనది కాదు. మొత్తం భారతదేశంలోని రాష్ట్రాలన్నింటికీ సంబంధించినది. జస్టిస్ జె.బి.పార్దివాలా, జస్టిస్ మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఇచ్చిన తీర్పు సూటిగా ఉంది. ఇందులో ఎలాంటి అనుమానాలు లేవు. అంతేకాదు గవర్నర్లు ఎంతో ఉండాలో నిర్దేశించింది. నెలలోగా బిల్లులను ఆమోదించాలని చెప్పింది. లేకుంటే అవి బిల్లులగా మారుతాయని తేల్చింది. ఈ తీర్పు ఎలాంటి అనుమానాలు లేకుండా చాలా స్పష్టంగా వుంది. గవర్నర్లంటే... కేంద్ర ప్రభుత్వానికి ఊడిగం చేసే దుస్సంప్రదాయానికి ఈ తీర్పు చెల్లుచీటీ రాసింది. బిజెపి ఎక్కడా ఈ తీర్పుపై మాట్లాడ లేదు. రాజ్యాంగానికి దెబ్బపడకుండా చూస్తామని చెప్పలేదు. గవర్నర్ అంటే కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో మెలగవలసిన వ్యక్తి కాదని, ఆ పదవి రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర వ్యవస్థ అని గతంలో 'ఎస్.ఆర్ బొమ్మై వర్సెస్ భారత ప్రభుత్వం' కేసులో సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. తాజాగా తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లులను ఆమోదించకుండా తనవద్దే తొక్కిపెట్టిన గవర్నర్ వైఖరిని సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా తప్పుబట్టింది. 'కీలకమైన 10 బిల్లులను ఆమోదించకుండా తన వద్దనే తొక్కిపెట్టి , ఆయన తీసుకున్న నిర్ణయం, వ్యవహరించిన తీరు చట్టవిరుద్ధం, ఏకపక్షం' అని అభివర్ణించింది. తమిళనాడు గవర్నర్ రవి తన నియామకం జరిగిన నాటినుంచీ ఇలాగే వ్యయహరించారు. ఒకసారి శాసనసభ బిల్లులను ఆమోదించిన తర్వాత వాటిపై నిర్ణయం తీసుకోవడానికి న్యాయస్థానం కాలపరిమితిని కూడా నిర్దేశిరచింది. ఈ బిల్లులకు సంబంధించి గవర్నర్ తీసుకున్న చర్యలన్నీ రద్దవుతా యని, అసెంబ్లీ... గవర్నర్‌కు తిరిగి పంపిన తేదీ నుంచి ఈ బిల్లులన్నీ ఆమోదం పొందినట్లు- పరిగణించాలని సుప్రీం స్పష్టం చేసింది. అంతేకాదు, గవర్నర్ రవి చిత్తశుద్ధితో వ్యవహరించలేదని కోర్టు తప్పుబట్టింది. ప్రజలచే ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాల సలహా మేరకు గవర్నర్ వ్యవహరించాలని, రాష్ట్రాలను వీటో చేసే అధికారం రాజ్యాంగం వీరికి ఇవ్వలేదని కోర్టు పునరుద్ఘాటించింది. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావసరాలు, సంక్షేమం కోసం చట్టాలను రూపొందిస్తాయి. వాటిని నిరోధించే వైఖరి రాజ్యాంగ విరుద్ధం. రాష్ట్ర ప్రభుత్వానికి అడ్డుపడటం గవర్నర్ పని కాదని ఎత్తిచూపుతూ...గవర్నర్ రవి అడ్డుకున్న పది బిల్లులను సుప్రీం ఆమోదించింది

## పోలీసుల విధి నిర్వహణ ఒత్తిడికి క్రీడలు ఉపశమనాన్ని కలిగిస్తాయి : కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్

### - క్రికెట్ ఆడి సిబ్బందిని ఉత్సాహపరిచిన కర్నూలు రేంజ్ డిఐజి, జిల్లా ఎస్పీ







కర్నూలు స్పోర్ట్స్, ఏప్రిల్ 17 (శ్రీ చక్ర ) : క్రీడలు ఆడటం ద్వారా మానసిక ఉల్లాసం లభిస్తుందని , పోలీసుల విధి నిర్వహణ ఒత్తిడిని ఎదుర్కోనేందుకు క్రీడలు ఎంతో దోహదపడుతాయని కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. గురువారం కర్నూలు ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ మైదానంలో ఎపిఎస్పీ, ఎస్డిఆర్ఎఫ్, సివిల్, ఎఆర్ పోలీసులకు నిర్వహించిన క్రికెట్ పోటీలను కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో నిత్యం విధుల్లో ఉండే సిబ్బందికి క్రీడలు నూతనోత్సహాన్ని ఇస్తాయన్నారు. క్రీడలతో శారీరక ధృడత్వానికి, ఆరోగ్యానికి దోహదం చేస్తాయన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రికెట్ పోటీల్లో కర్నూలు జిల్లా సివిల్, ఎఆర్ పోలీసు జట్టుకు కెప్టెన్ గా కర్నూలు రేంజ్ డిఐజి వ్యవహరించగా, ఎపిఎస్పీ, ఎస్డీఆర్ఎఫ్ పోలీసు జట్టుకు కెప్టెన్ గా కర్నూలు జిల్లా ఎస్పీ వ్యవహరించారు. ఇరు జట్ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రా గా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎపిఎస్పీ 2వ బెటాలియన్ అడిషనల్ కమాడెంట్ నాగేంద్రరావు, కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, అసిస్టెంట్ కమాండెంట్ ఎస్.ఎం. భాషా, సుధాకర్ రెడ్డి, రవి కిరణ్ , వెంకటరమణ, సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, సివిల్, ఎఆర్, ఎపిఎస్పీ ఎస్డీఆర్ఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

## వినూత్న ఆలోచనలతో విద్యార్థులు ముందుకు సాగాలి

### ఘనంగా జిల్లా ఈఎండిపి ఎక్స్పోడీఈవో షేక్ సలీం బాషా





రామచంద్రపురం, ఏప్రిల్ 17(శ్రీచక్ర) విద్యార్థులు పాఠశాల దశనుంచే నూతన ఆలోచనలతో ముందుకు సాగాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాష పిలుపునిచ్చారు. రామచంద్రపురం కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జాతీయ ఉన్నత పాఠశాలలో గురువారం ఎంటర్ ప్రెన్యూరల్ మైండ్ సెట్ డెవలప్మెంట్ ప్రోగ్రాం భాగంగా జిల్లాస్థాయి ఎక్స్పో నిర్వహించారు. రామచంద్రపురం డివైఈవో పి రామలక్ష్మణ మూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో డిఈఓ డాక్టర్ సలీం భాష మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యతో పాటు ఉపాధి కల్పనకు ప్రభుత్వం విద్యార్థి దశ నుంచే పారిశ్రామికవేత్తలుగా తయారు చేసేందుకు ఇస్తున్న శిక్షణ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. భవిష్యత్తు తరాల్లో ఎంతోమంది పారిశ్రామికవేత్తలుగా ఎదిగి వారు ఉపాధి పొందడంతో పాటుగా ఇతరులకు ఉపాధి కల్పించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. సమావేశంలో ఫైనాన్స్ అండ్ అకౌంట్ అధికారి జి.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఈఎండిపి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో కృషిచేసిన సమగ్ర శిక్ష ఏఎమ్ఓ పి.రాంబాబు జిల్లా సైన్స్ అధికారి జివిఎస్ సుబ్రహ్మణ్యం అభినందించారు. సమావేశంలో జిల్లా సైన్స్ అధికారి జి వివిఎస్ సుబ్రహ్మణ్యం, ఈఎండీపీ జోనల్ మేనేజర్ యనమదల నవ్య తదితరులు మాట్లాడారు. అనంతరం జిల్లా ఈఎండీపీ ఎక్స్పోను ఈవో డాక్టర్ సలీం భాష ప్రారంభించారు. జిల్లాలోని మండపేట, పాలగుమ్మి, అనాతవరం, ఇందుపల్లి, కాలేరు ,పొన్నమండ, అమలాపురం, గంగలకుర్రు అగ్రహారం ఉన్నత పాఠశాల నుంచి ఈఎండిపి ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ ప్రాజెక్టులలో ఉత్తమ ప్రాజెక్టుగా జడ్పీ ఉన్నత పాఠశాల పాలగుమ్మి, మండపేట ఎస్ జి మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ,ద్వితీయ స్థానాలు నిలిచారు. ఇందుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతి అందజేశారు. జిల్లాస్థాయిలో ప్రథమ ద్వితీయ స్థానాలు పొందిన పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ఎక్స్ పో లో పాల్గొంటారని జోనల్ కోఆర్డినేటర్ నవ్య తెలిపారు.జ్యూరీ కమిటీ సభ్యులు డివైఈఓ పి. రామలక్ష్మణమూర్తి, డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు సారా, ఎఫ్ఏఓ జి. ప్రవీణ్ కుమార్, ఏఎంఓ పి.రాంబాబు, ఐఈ కోఆర్డినేటర్ ఎంపీపీ సత్యనారాయణలు వ్యవహరించారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన ప్రాజెక్టుల రూపకల్పన చేసిన విద్యార్థులకు జ్ఞాపికలు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు తాడి వీర రాఘవరెడ్డి, బి.శ్రీనివాసరాజు, సిహెచ్ వీ సోమిరెడ్డి, వాసంశెట్టి నాగేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మరమ్మతులకు నోచుకోక తుప్పు పట్టి పోతున్న కొత్త ట్రాన్స్ఫార్మర్లు,- పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు






పెద్దకడుబూరు, ఏప్రిల్, 17( శ్రీ చక్ర):- పెద్దకడబూరు మండల పరిధిలోని హెచ్. మురువని 33/ 11 కె.వి విద్యుత్ ట్రాన్స్ఫర్ ఆవరణలో అన్నదాతలకు వ్యవసాయ బోరు, బావులకు వచ్చిన కొత్త విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లు మంజూరై కొన్ని నెలల గడిచిన కూడా ఉన్నచోటే తుప్పు పట్టి పోవడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ విద్యుత్ అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరించడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం నుండి విడుదలైన వ్యవసాయానికి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను అన్నదాతలకు సకాలంలో వ్యవసాయానికి బోరు,బావుల క్రింద విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను అమర్చాల్సింది పోయి అవేవీ పట్టించుకోకుండా హెచ్. మురవని విద్యుత్ సబ్ స్టేషన్ లో ఉన్నచోటే కుళ్ళిపోవడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ సకాలంలో సీనియార్టీ ప్రకారం విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లు రైతులకు మంజూరైనప్పటికీ గాను అవేవీ పట్టించుకోకుండా అన్నదాతలను పట్టిపీడిస్తున్న మండల విద్యుత్ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవడంలో ట్రాన్స్కో ఏడీలు, డీఈలు, మీనమేషాలు లెక్కిస్తున్నారని పెద్దకడుబూరు మండల చుట్టూ ప్రక్కల గ్రామీణ ప్రాంత వాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హెచ్ .మురువని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కార్యాలయ ఆవరణంలో రైతులకు కావాల్సిన కొత్త విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లు, వాటికి కావాల్సిన పనిముట్లు, సామాన్లు,విద్యుత్ వైర్లు, విద్యుత్ స్తంభాలు అన్నీ ఉన్నా కూడా పనులు చేయకుండా ఉన్నచోటే తుప్పు పట్టి పోతున్నాయని అన్నదాతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారుల పనితీరుపై అన్నీ ఉన్న అల్లుడు నోట్లో శని అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని పెద్దకడుబూరు మండల గ్రామీణ ప్రాంతవాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నుండి వ్యవసాయానికి కావాల్సిన పనిముట్లు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు వచ్చిన కూడా వాటిని సకాలంలో అన్నదాతలకు వ్యవసాయ బోరు,బావులకు పనులు చేయకుండా ఉండడంతో పెద్దకడుబూరు మండల విద్యుత్ ట్రాన్స్కో ఏఈ పై చర్యలు తీసుకోవాలని వ్యవసాయ బోరు బావు రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ పనిముట్లు కొచ్చిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లు, విద్యుత్ పరికరాలు, విద్యుత్ స్తంభాలు అన్ని హెచ్. మురవని విద్యుత్ సబ్‌స్టేషన్ కార్యాలయానికే పరిమితం కావడంతో అన్నదాతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సకాలంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను అన్నదాతలకు వ్యవసాయానికి అమర్చి అన్నదాతలు పడుతున్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల నుండి అష్ట కష్టాలు పడుతున్న అన్నదాతలను గట్టెక్కించాల్సిన విద్యుత్ అధికారులే అన్నదాతలను పట్టిపీడిస్తున్నారని మండల ప్రజలు వాపోతున్నారు.

## స్వర్ణ పుష్ప అలంకరణలో మూల బృందావన దర్శనం



మంత్రాలయం, ఏప్రిల్ 17(శ్రీ చక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మం త్రాల యం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో మూల బృందావనాన్నికి విశేష స్వర్ణ కవచాలు, పుష్పాలతో అలంకరించారు. గురువారం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు ఆధ్వర్యంలో ముందుగా గ్రామ దేవత శ్రీ మంచాలమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీరాఘవేంద్రస్వామి మూలబృం దావనాన్నికివిశేష పంచామృతా భిషేకం, ఫల పుష్పాభిషేకం, సుప్రభాత సేవ, తులసి అర్చన, ఉత్సవ రాయల పాద పూజ, కనక మహా పూజ, నిత్య నిర్మల్య అభిషేక పూజలు చేశారు. సంస్థాన పూజల్లో భాగంగా శ్రీ మూల రామ దేవతలకు విశేష అభిషేక పూజలు చేసి హారతి ఇచ్చారు. భక్తులు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కు లు తీర్చుకున్నారు. రాత్రి ఉత్సవ మూర్తి శ్రీ ప్రహ్లాద రాయలను గజ, కొయ్య, వెండి, బంగారు, నవరత్న రథోత్సవాలపై ఉంచి మఠం ప్రాకారంలో అశేష భక్తుల నడుమ ఘనంగా ఊరేగించారు. అనంతరంఉత్సవమూర్తికి ఉయ్యాల సేవ చేసి మహా మంగళహారతి ఇచ్చారు. శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో మంత్రాలయం చేరుకున్నారు.



కేంద్ర బొగ్గు గనుల శాఖ సహాయ మంత్రి ప్రహ్లాద్ జోషికి కర్నూలు ఓర్వకల్ విమానాశ్రయంలో స్వాగతం పలికిన మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్.

## కందుకూరి పురస్కార గ్రహీతలను సత్కరించిన మాజీ రాజ్యసభ సభ్యులు టీ జి వెంకటేష్



కర్నూలు, ఏప్రిల్ 17 (శ్రీచక్ర): నిన్న విజయవాడలో కందుకూరి విశిష్ట పురస్కారం అందుకున్న ఐదు మంది కళాకారులను మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ సత్కరించి అభినందించారు. గురువారం తన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉగాది పురస్కారాలు, కందుకూరి పురస్కారాలు టీజీవి కళాక్షేత్రానికి లభించడం సంతోషం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఐదు కందుకూరి విశిష్ట పురస్కారాలు టీజీవి కళాక్షేత్రానికి రావటం విశేషంఅన్నారు.అవార్డులుసాధించడానికి తగిన ప్రోత్సాహం కళాక్షేత్రం ఇస్తుందన్నారు. కార్యక్రమంలో టీ జీవి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య, కార్యదర్శి మహమ్మద్ మియ, కె.వి రమణ, పి రాజారత్నం తదితరులు పాల్గొన్నారు. పురస్కార గ్రహీతలు గాండ్ల లక్ష్మన్న, జీవి శ్రీనివాస్ రెడ్డి,ఎర్రమ పాండురంగయ్య, ఎమ్మార్‌రాధికవనారసమంజులనుఆయన అభినందించి చంద్ర బాబు జన్మదిన వేడుకలలో వారికి విశేష సత్కారం చేస్తామన్నారు.

## పేద విద్యార్థికి రూ 5 వేలు సహకారం



భీమవరం;ఏప్రిల్ 17,(శ్రీ చక్ర) ప్రతిభ కలిగిన పేద విద్యార్థులను ప్రోత్సహించాలని నల్లా విజయలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నల్లా సత్య కిరణ్ ప్రసాద్ అన్నారు. గురువారం భీమవరంలోని గోకేటి లక్ష్మి నారాయణ అనే విద్యార్థికి చదువు నిమిత్తం రూ 5 వేలు సహకారం అందించారు. దాతలు అందిస్తున్న సహకారాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దాయన చంద్రజీ, శ్రీవిద్యా స్కూల్ కరస్పాండెంట్ లక్ష్మి భవానీ పాల్గొన్నారు.

## నేడే అంగరంగ వైభవంగా జాలవడి శ్రీ భీమరాయ స్వామి రథోత్సవం,

పెద్దకడుబూరు,ఏప్రిల్, 17 (శ్రీ చక్ర):- పెద్దకడబూరు మండల పరిధిలోని జాలవడి గ్రామంలో నేటి నుండి శుక్ర,శని రెండు రోజులపాటు జాలవడి శ్రీ భీమరాయ స్వామి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయని ఆలయ ధర్మకర్త జి. విరుపాక్షి రెడ్డి, ఆలయ అర్చకులు టీ.నాగరాజు స్వామి, జాలవడి గ్రామ పెద్దలు తెలిపారు. ఉత్సవాలను తిలకించడానికి పుట్టు ప్రక్కల గ్రామీణ ప్రాంత ప్రజలే కాకుండా కర్ణాటక, ఆంధ్ర,తెలంగాణ తదితర రాష్ట్రాల నుండి భారీ సంఖ్యలో భక్తులు పాల్గొంటారని గ్రామ పెద్దలు తెలిపారు. రెండు రోజులు జరుగు శ్రీ భీమరాయ స్వామి ఉత్సవాలలో భాగంగా డ్రామాలు, నాటక ప్రదర్శనలు, రంగురాటాలు ఇంకా వివిధ రకాల ఆటల పోటీలు జరుగుతాయని భక్తులు తెలిపారు




## టీడీపీ నాయకుల కొమ్ము కాస్తున్న 4వ పట్టణ సిఐ

### మాజీ ఎం ఎల్ ఏ కాటసాని రాంభూపాల్ రెడ్డి



కర్నూలు, ఏప్రిల్ 17 (శ్రీచక్ర): వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి గురువారం తన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతో పోలీసులు దిగజారుడు ఉద్యోగాలు చేస్తున్నారు అని మండిపడ్డారు. టిడిపి నాయకులకు ఒక న్యాయం మాకు ఒక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు.కర్నూలు 4వ పట్టణ సిఐ టీడీపీ నాయకులకు కొమ్ము కాస్తున్నాడు అని మండిపడ్డారు. సిఐ పోలీసు డ్రెస్ తీసివేసి పచ్చ రంగు బట్టలు వేసుకొని డ్యూటీ చేస్తే బాగుంటుందని కాటసాని అన్నారు.ఎల్లకాలం ఇదే ప్రభుత్వం ఉండదు అది గుర్తుపెట్టుకొని ఉద్యోగాలు చేయండి అని పోలీసులకు హెచ్చరించారు. ఒక నాయకుడుపై బురదచల్లే ముందు నిజామా కాదా అని తెలుసుకొని మాట్లాడాలే తప్ప అబద్ధపు మాటలు మాట్లాడడం సరికాదు అని అన్నారు. ఎంపీ శబరి నాపై అబద్ధపు మాటలు మాట్లాడుతూ జగన్నాథ గట్టుపై కబ్జా చేశాను అన్నట్లు మాట్లాడడం కరెక్ట్ కాదు మీకు చేతనైతే రికార్డెడ్ గా నిరూపించండి అని ఆయన అన్నారు. ఎంపీకి విజ్ఞప్తి రేషన్ బియ్యన్ని ఏవిధంగా పట్టుకున్నారో అదే విధంగా వైన్ షాపులను బార్ షాపులాగా మార్చుకొని అమ్ముకుంటూ, గ్రామాల్లో బెల్ట్ షాపులు నడుపుకుంటుంటే ఇవి ఏవి మీ కంటకనపడవా అని అన్నారు.. మీకు చేతనైతే ఎక్సైజ్ అధికారులను తీసుకొని పోయి దాడులు చేయండి అని కాటసాని అన్నారు.

## వైఎస్ఆర్ సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డిని మర్యాదపూర్వక కలిసిన జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు షేక్ ఇలియాస్ ఖాన్



కర్నూలు, ఏప్రిల్ 17(శ్రీచక్ర): నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు షేక్ ఇలియాస్ ఖాన్, జిల్లా పరిషత్ చైర్మన్ ఏర్రబోతుల పాపిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డిని గురువారంతన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలోఓర్వకల్లు మండల జడ్పిటిసి రంగనాథ్ గౌడ్, గూడూరు మండలజడ్పిటిసి మౌలాలి, వైఎస్ఆర్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## హజ్ కమిటీ సభ్యుడిగా సూరి మన్సూర్ అలీ ఖాన్



కర్నూలు, ఏప్రిల్ 17 (శ్రీచక్ర): రాష్ట్ర ప్రభుత్వం నియమించిన హజ్ కమిటీలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సూరి మన్సూర్ అలీ ఖాన్‌కు చోటు దక్కింది. సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆయన్ను సామాజిక కార్యకర్తల విభాగం కింద హజ్ కమిటీ సభ్యుడిగా నియమిస్తూ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీ పదవీ కాలం మూడేళ్లు ఉంటుంది. హజ్ కమిటీ సభ్యుడిగా తనను నియమించిన సీఎం చంద్రబాబు నాయుడుకు, సేవా కార్యక్రమాలు చేయాలని ప్రోత్సహించిన రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు ఎప్పుడూ ముందుంటానని ఆయన చెప్పారు.

## నగర పౌరుల అరచేతిలో నగరపాలక సేవలు

### ప్రతి ఒక్కరూ పురసేవ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి

### నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ

కర్నూలు, ఏప్రిల్ 17 (శ్రీచక్ర): నగర పౌరులు అరచేతిలో నగరపాలక సేవలు పొందవచ్చని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నగరాలు, పట్టణాల ప్రజల సౌకర్యార్థం, స్థానిక సమస్యలకు సులువుగా పరిష్కారం పొందేందుకు వీలుగా 'పురమిత్ర' యాప్‌ను రూపొందించిందని, నగరపాలకకు సంబంధించిన సమస్త సేవలను కార్యాలయానికి వెళ్ళాల్సిన అవసరం లేకుండా, సులువుగా 'పురమిత్ర'లోనే సకల సేవలు పొందవచ్చని పేర్కొన్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, ఇళ్లలో చెత్త సేకరణ, ఇంటి పన్ను చెల్లింపు, భవన నిర్మాణ అనుమతులు, ఆక్రమణలు, ప్రజారోగ్యం, దోమలు, కుక్కల బెడద, రహదారులపై గుంతలు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, కుళాయిల ఏర్పాటు, పేదరిక నిర్మూలన, వంటి 119 రకాల సేవలు పురసేవ యాప్‌లో అందుతాయని వెల్లడించారు. దీనిని ప్లే స్టోర్ లేదా యాప్ స్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. టైప్ చేసి లేదా లేదా వాయిస్ రూపంలోనూ పంపేందుకు అవకాశం ఉందని, సమస్యను ఫోటో తీస్తే ఆటోమెటిగ్గా ఏఐ ద్వారా సంబంధిత చిరునామా అధికారులకు వస్తుందని వెల్లడించారు. నగరంలో ఇప్పటికి 50 వేల మంది పౌరులు పురమిత్ర యాప్‌ను డౌన్లోడ్ చేసుకున్నారని, మిగిలిన పౌరులు సైతం డౌన్లోడ్ చేసుకోవాలని అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ సూచించారు.



# నేడు కర్నూలు గోదాగోకులం నందు 2వేల మందితో విష్ణు సహస్రనామ పారాయణం

### శ్రీమద్రామాయణ మహాయజ్ఞం పూర్ణాహుతి-శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామిజీ








కర్నూలు, ఏప్రిల్ 17 (శ్రీచక్ర): మహామహోపాధ్యాయ కవిశాబ్దిక కేసరి, ఉభయ వేదాంత పండితులు శాస్త్ర రత్నాకర, సత్సంప్రదాయ పరిరక్షణ సభ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్రీరంగం నల్లాన్ చక్రవర్తుల రఘునాథాచార్య స్వామి వారి శత జయంతి వేడుకల సందర్భంగా గత నాలుగు రోజులుగా కర్నూలు శివారులోని గోదాగోకులం నందు జరుగుతున్న శ్రీమద్రామాయణ మహా యజ్ఞం అత్యంత వైభవంగా జరుగుతున్నదని శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామిజీ అన్నారు. గోదాగోకులం నందు గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ శ్రీ రఘునాథ ఆచార్యుల వారి విద్వత్తు అసామాన్యం. ఇరవై ఒక్క సంవత్సరాల వయస్సులో సమస్త వేద ధర్మశాస్త్రాల పాండిత్యాన్ని ఆపోసన పట్టి దేశంలోని పండితులందరికీ బహిరంగచర్చకు రమ్మని సవాలు విసిరిన ధీశాలి. మహా పండితులకు శ్రీ భాష్యాన్ని ముమ్మారు ప్రబోధించిన విద్వత్ శిరోమణి. శ్రీ విష్ణు సహస్రనామావళికి తెలుగులో 1200 పుటలతో విస్తృతమైన వ్యాఖ్యను సామాన్య మానవులకు సైతం అర్థమయ్యేలా రచించిన సాహితీ దిగ్గజం. 95 సంవత్సరాల వయస్సులో కూడా అసాధారణ జ్ఞాపక శక్తిని కలిగి సంస్కృత తెలుగు సాహిత్య ధార్మిక గ్రంథాలలోని అనేకమైన సందేహాలను తీర్చి, సనాతన ధార్మిక సంప్రదాయక జీవన విధానాల గురించి మార్గోపదేశం చేసిన మహానుభావులు. వారి శత జయంతి ఉత్సవాల సందర్భంగా గీత నాలుగు రోజులుగా నిర్వహించబడుతున్న శ్రీ రామాయణ మహా యజ్ఞ పూర్ణాహుతి వారి తిరు నక్షత్ర పవిత్ర తిథి సందర్భంగా శుక్రవారం నిర్వహించబడుతోంది. రామాయణాన్ని విశ్వ శ్రేయః కావ్యంగా అభివర్ణించి అత్యంత ప్రచారం కల్పించిన వారి జయంతి సందర్భంగా శ్రీమద్రామాయణ మహాయజ్ఞం నిర్వహించటము, అందులో భాగంగా రామాయణాన్ని గురించినటువంటి విభిన్న అంశాల పైన ప్రవచకులచే ప్రసంగాలు ఇప్పించటము జరుగుతున్నది. చివరి రోజున శుక్రవారం నాడు దేశవ్యాప్తంగా వివిధ పీఠాధిపతులు, స్వామిజీలు, ముప్పది మందికి పైగా ఉభయ వేదాంత పండితులు పాల్గొని శ్రీ రఘునాథాచార్యుల వారి జయంతి ఉత్సవాలను నిర్వహించుకోవలసిన ఆవశ్యకతను, వారి విశిష్టతను వివరిస్తూ వారికి నివాళులర్పిస్తారు. ఇంతటి పరమ పవిత్రమైన కార్యక్రమంలో 2000 మందికి పైగా భక్తులచే విష్ణు సహస్రనామ పారాయణం కూడా నిర్వహించబడుతోంది. లోకకల్యాణకారకమైన ఈ కార్యక్రమంలో నగర వాసులంతా అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొని గోదా రంగనాథ స్వామి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు. భక్తులందరికీ భోజనాలతో పాటు శ్రీ గోదా రంగనాయికి ప్రసాదాన్ని భక్తులందరికీ అందించనున్నారు.ఈ కార్యక్రమంలో ప్రయాగ్రాజ్ నుండి రాఘవ ప్రపన్న జీయర్ స్వామిజీ, శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ బృందావన రామానుజ జీయర్ స్వామిజీ, శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శఠగోపముని రామానూజ జీయర్ స్వామిజీ, గోదాగోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్త, ట్రస్టీ పల్లెర్ల నాగరాజు, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, శ్రీమద్రామాయణ ప్రవచన యజ్ఞ సమన్వయకర్త డాక్టర్ తొగట సురేశ్ బాబు, గోదాపరివారం సభ్యులు పాలాది సుబ్రహ్మణ్యం, పెరుమాళ్ళ బాలసుధాకర్, వేముల జనార్ధన్, ఇటిక్యాల పుల్లయ్య, భీమిశెట్టి ప్రకాశ్, లింగం రవి, సురేష్, తలుపుల శ్రీనాథ్, పాలాది వెంకట సుబ్రహ్మణ్యం, చిత్రాల వీరయ్య, వేముల పవన్ కుమార్, డాక్టర్ నాగనారాయణ రావుపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. గురువారం జరిగిన శ్రీమద్రామాయణం విశిష్టతపై హిందీ అద్యాపకులు యం. పార్వతి, తెలుగు ఉపాధ్యాయిని పసుపులేటి నీలిమ, అవధాని డాక్టర్ గంగుల నాగరాజు, యం గోపాలా చార్యులు, తదితరులు ప్రవచించారు.

# ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించాలి

### హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే 60 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గించవచ్చు:జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్









కర్నూలు, ఏప్రిల్ 17 (శ్రీచక్ర): ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కు, రహదారి భద్రత నిబంధనల పై పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ సంధర్బంగా గురువారం కర్నూలు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్మెట్ అవగాహన ర్యాలీ, అధునాతన ట్రాఫిక్ నియంత్రణ పరికరాలను కర్నూలు స్థానిక కొండారెడ్డి బురుజు వద్ద కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐజెండా ఊపి ప్రారంభించారు. ఈ సంధర్బంగా విలేకరులతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సామాజిక భాద్యత కలిగిన దాతల సహాకారంతో ట్రాఫిక్ నియంత్రణకు కర్నూలు మెడికవర్ హాస్పిటల్ 35 బారికేడ్స్ , మైపర్ ఫార్మసి కళాశాల 10 బారికేడ్స్ , కెనరా బ్యాంక్ 5 బారికేడ్స్ మొత్తం 50 అధునాతన బారికేడ్స్ ను అందజేశారన్నారు.వారికి ధన్యవాధాలు తెలియజేస్తున్నామన్నారు.వివిధ పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్స్, హాస్పిటల్స్ తదితర ప్రాంతాలలో ట్రాఫిక్ పై అవగాహన కల్పించే 40 పెద్ద స్టిక్కర్స్ ను అతికిస్తారన్నారు. ఈ స్టిక్కర్స్ ఓవర్ స్పీడ్ చేయకూడదని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వావాహనాలు నడపాలని, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించకూడదని అవగాహన కల్పించే విధంగా ఉంటాయన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే 60 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గించవచ్చన్నారు. రాంగ్ రూట్ లలో వెళ్ళకూడదన్నారు. ఫుట్ పాత్ ఆక్రమణలకు పాల్పడకూడదన్నారు. ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహాకరించాలన్నారు. ఎండకాలంలో ట్రాఫిక్ సిబ్బంది గంటలకొద్ది ఎండ వేడిని తట్టుకుంటూ తమ విధులను నిర్వర్తించాల్సి ఉంటుందని సూర్యుడి తాపం నుంచి రక్షణ, ఉపశమనం పొందేందుకు టోపిలు , వాటర్ బాటిల్స్, గ్లూకోజ్ ప్యాకెట్స్ ను అందజేశామన్నారు. అనంతరం బారికేడ్స్ దాతలైన మెడికవర్ హాస్పిటల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వై. మహేశ్వరరెడ్డి, మేనేజర్ ఖాధర్ భాషా, మైపర్ ఫార్మసి కళాశాల ప్రిన్సిపాల్ సతీష్ , కెనరా బ్యాంకు రీజినల్ మేనేజర్ సుశాంత్ లకు జిల్లా ఎస్పీ జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, డిఎస్పీలు బాబు ప్రసాద్, భాస్కర్ రావు, ప్రసాద్, సిఐలు మన్సురుద్దీన్, తేజమూర్తి, అబ్దుల్ గౌస్, ఆర్ ఎస్సై హుస్సేన్ కర్నూలు ట్రాఫిక్ పోలీసులు, కర్నూలు పట్టణంలోని షోరూమ్ ల సిబ్బంది, మైపర్ ఫార్మసీ కళాశాల విద్యార్థులు ఉన్నారు.

## విద్యార్థులకు మార్కులతో కూడిన ప్రగతి కార్డులను 21వ తేదీ నాటికి అందించాలి: జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య

కర్నూలు ఏప్రిల్ 17 (శ్రీచక్ర): జిల్లాలోని విద్యార్థులకు మార్కులతో కూడిన ప్రగతి కార్డులను 21వ తేదీ నాటికి అందించాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం పాఠశాలల ముగింపుకు సంబంధించి వెబెక్స్ ద్వారా సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని విద్యార్థులకు మార్కులతో కూడిన ప్రగతి కార్డులను 21వ తేదీ నాటికి అందించి ఆన్లైన్ నమోదు పూర్తి చేయాలన్నారు.. పై తరగతులకు చేర్చే ప్రక్రియ పూర్తిచేసి సోమవారం నాడు కొత్త తరగతుల్లో కూర్చునే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. పాఠశాల ఆవశ్యకత, విద్యా ప్రమాణాల గురించి విద్యార్థులకు తెలియజేయాలని. ఈ ప్రక్రియ ఒకటి నుండి 10వ తరగతి వరకు అన్ని తరగతులవరకు జరిగేలా చూడాలని జేసీ ఆదేశించారు..జిల్లావ్యాప్తంగా 4,21, 632 విద్యార్థులు పై తరగతులకు వెళ్తున్నందున వారందరికీ స్కూలు ప్రత్యేకతల ను తెలియజేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 1886 అంగన్వాడి కేంద్రాల నుండి పూర్వ ప్రాథమిక విద్యను పూర్తిచేసుకుని ప్రాథమిక విద్యలోకి చేరుతున్నందున వారందరూ మన పాఠశాలల్లో చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. రాబోయే మూడు రోజులు అనగా 21, 22, 23 తేదీలలో విద్యార్థులు కొత్త తరగతుల్లోకి మారేలా సంబంధిత అన్నీ స్థాయిలలోని విద్యాశాఖాధికారులు కృషి చేయాలన్నారు.. 21 నుండి అందరికీ డే వైస్ షెడ్యూల్ ఇచ్చి ఉన్నందున షెడ్యూల్ ప్రకారం కార్యాచరణలోకి వెళ్లాలన్నారు..పర్యవేక్షణ నిమిత్తం నియమించిన సెక్టోరియల్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఈ క్రియాశీలక కార్యాచరణ నిమిత్తం జిల్లా,డివిజన్, మండలస్థాయి మానిటరింగ్ కమిటీలు నియమించడం జరిగిందని, ఆయా కమిటీలు విస్తృతంగా పర్యటించి నూటికి నూరు శాతం ఇచ్చిన ఆదేశాలు అమలయ్యేలా, ఆచరణాత్మక కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.శ్యామ్యూల్ పాల్ ,జిల్లా లోని కాన్స్టిట్యూటెన్సీ లెవెల్ ఆఫీసర్స్, మండల్ స్పెషల్.ఆఫీసర్స్ , సిడిపీఓలు, సీఈఓ జేపీ , కర్నూలు, డిప్యూటీ డిఈఓలు, మండల విద్యాధికారులు క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## బాధితుడు పోగొట్టుకున్న చీరల బ్యాగు అప్పగింత



కర్నూలు, ఏప్రిల్ 17 (శ్రీచక్ర): ఆటోలో పోగొట్టుకున్న చీరల బ్యాగును వెతికించి బాధితుడికి కమాండ్ కంట్రోల్ పోలీసులు గురువారం అందించారు.తమిళనాడు మధురై దగ్గర శంకర్కోయిల్ గ్రామంకు చెందిన చీరల వ్యాపారస్తుడు జగదీష్. కర్నూల్ మౌర్య ఇన్ దగ్గర ఆటో ఎక్కి చందనబ్రదర్స్ , డ్రెస్ సర్కిల్ దగ్గర ఆటో దిగాడు. ఆటోలో రూ. 12 వేల విలువ చేసే చీరల బ్యాగును ఆటోలో మర్చిపోయాడు. అతను కర్నూలు రెండవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ఇటీవలకొత్తగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా కమాండ్ కంట్రోల్ సిఐ శివశంకర్ ఆధ్వర్యంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఉన్న ఏఎస్ఐ అస్లాం , హెడ్ కానిస్టేబుల్ రమేష్ సీసీ కెమెరాల ద్వారా సీసీ ఫుటేజ్ పరిశీలించి ఆటోని గుర్తించారు. ఆటో టాప్ నెంబర్ తెలుసుకొని ఆటో డ్రైవర్ రషీద్ ను పిలిపించి చీరల బ్యాగును బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా తమిళనాడు చెందిన జగధీష్ పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశాడు.

# రక్తదానం మహాదానం

## జిల్లా పంచాయతీ అధికారి అరుణ శ్రీ





భీమవరం ఏప్రిల్ 18( శ్రీ చక్ర )జిల్లా కలెక్టర్ చదలవాడ .నాగరాణి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పశ్చిమగోదావరి జిల్లా శాఖ జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం వివిధ ప్రభుత్వ శాఖల నుండి రక్త సేకరణలో భాగంగా బుధవారం న జిల్లా గ్రామ పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్స్ తాడేపల్లిగూడెం, పాలకొల్లు ఎంపీడీవో ఆఫీస్ లో, తణుకు నరసాపురం భీమవరం రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్లో బ్లడ్ డొనేషన్ క్యాంప్స్ నిర్వహించారు. పై బ్లడ్ డొనేషన్ క్యాంపు లందు పంచాయతీ ఉద్యోగస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామ పంచాయతీ అధికారి అరుణశ్రీ రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ భీమవరం నందు రక్తదాన శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు.సుమారుగా 90 మంది జిల్లా గ్రామ పంచాయతీ ఉద్యోగస్తులు, అధికారులు రక్తదానం చేయడం జరిగింది.డాక్టర్ ఎం ఎస్ వి భద్రిరాజు చైర్మన్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చేతుల మీదుగా బ్లడ్ డొనేషన్ చేసిన దాతలకు, ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం జరిగింది.రక్త దానం చేసిన దాతలకు రెడ్ క్రాస్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ బ్లడ్ డొనేషన్ క్యాంప్ నందు గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది,రెడ్ క్రాస్ వాలంటీర్స్, స్టాప్ పాల్గొనడం జరిగింది.

# 20న రామచంద్రపురంలో మెగా ఉచిత వైద్య శిబిరం

## కార్పొరేట్ ఆసుపత్రి వైద్యులుచే వైద్య పరీక్షలు సిఎం చంద్రబాబు పుట్టినరోజుకి : మంత్రి మంత్రి సుభాష్



రామచంద్రపురం, ఏప్రిల్ 17( శ్రీచక్ర)స్వర్ణాంధ్ర విజన్ -2047 సాధకులు, నవ్యంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు బాబు నాయుడు 75 వ జన్మదినాన్ని పురస్కరించుకొని మీ ఆరోగ్యం- మా బాధ్యత అనే నినాదంతో “సత్యం వాసంశెట్టి ఫౌండేషన్” ఆధ్వర్యంలో ఈ నెల ఏప్రిల్ 20 న ఉదయం 9 గంటలకు రామచంద్రపురం వివిఎస్ఎం ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడించారు. ఈ ఈ మేరకు ఆయన గురువారం పార్టీ కార్యాలయంలో స్థానిక విలేఖర్లతో మాట్లాడారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రులైన అపోలో, మెడీ కవర్, మెడ్ వే సంజీవని, అగర్వాల్ కంటి ఆసుపత్రి తదితర ఆసుపత్రుల నుంచి వైద్యులు పాల్గొని ఉచిత వైద్య సేవలు, ఉచితంగా మందులు అందిస్తారని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో అన్ని రకాల వ్యాధులతో పాటు, ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధులకు, స్త్రీల( గైనిక్ ) సమస్యలకు నిపుణులచే వైద్య పరీక్షలు నిర్వహిస్తారు అన్నారు. ఈ వైద్య శిబిరంలో ఈసీజీ, టు డి ఎకో, బిపి, షుగర్ తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారన్నారు. ఏప్రిల్ 20 న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ ఉచిత వైద్య శిబిరం జరుగుతుందని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురం నియోజవర్గంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నవ్యాంధ్రప్రదేశ్ కు ప్రపంచ స్థాయి రాజధానిని నిర్మిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు మంత్రి సుభాష్ ఈ సందర్భంగా తెలిపారు.

# సిహెచ్ఓ లకు ఉద్యోగ భద్రత కల్పించాలి. గొల్లపాలెం పిహెచ్ వద్ద నిరసన చేపట్టిన సిహెచ్వోలు

కాజులూరు ,ఏప్రిల్ 17(శ్రీచక్ర)వైద్య ఆరోగ్య శాఖ లోని ఎన్ హెచ్ ఎం కింద పనిచేస్తున్న సిహెచ్వోలకు ఉద్యోగ భద్రత కల్పించాలని పలువురు సిహెచ్వోలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు గురువారం గొల్లపాలెం పీహెచ్సీ పరిధిలో పనిచేస్తున్న పలువురు సిహెచ్వోలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈసందర్భంగా నిరసనకారులు మాట్లాడుతూ తమకు గత 2 సంవత్సరాలుగా జీతాభాత్యాల విషయంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నామన్నారు.23 శాతం వేతన సవరణ ఇప్పటి వరకు అమలు కాలేదని అన్నారు.పని ఆధారిత ప్రోత్సాహకాలను క్రమబదీకరించాలని ఈసంధర్బంగా కోరారు.అలాగే ఈపీఎఫ్ ను పునరుదరించాలని డిమాండ్ చేశారు.గత 6 సంవత్సరాల నుండి ఎటువంటి ఇంక్రిమెంట్ లేకపోవటంపై ఆవేదన వ్యక్తంచేశారు.




తమకు ఉద్యోగ భద్రత కల్పించి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఈసందర్భంగా పేర్కొన్నారు.

# చెందోడు అంగన్వాడీ స్కూల్లో ఘనంగా పోషణ పక్వాడ కార్యక్రమం

**పోషణ పక్వాడ పై అవగాహన కల్పిస్తున్న సిడిపిఓ ముని కుమారి,సూపర్వైజర్ కవిత....,**
**అంగన్వాడీ టీచర్లు కోమది,రాజేశ్వరి, రూప,భారతి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం ఏర్పాటు...,**

కోట ఏప్రిల్ 17 (శ్రీ చక్ర): కోట మండలంలోని చెందోడు అంగన్వాడి స్కూల్లో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని అంగన్వాడి సిడిపిఓ మునికుమారి ఆదేశాల మేరకు స్థానిక అంగన్వాడి టీచర్ కోమది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గురువారం కోట మండలంలోని చెందోడు పంచాయతీలో ఉన్న అంగన్వాడి స్కూలు నందు పోషణ పక్వాడ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు,బాలింత తల్లులకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు.అదేవిధంగా పోషక ఆహార విలువలు మహిళలకు చిరుధాన్యాల వల్ల అందే పోషక విలువలను క్షుణ్ణంగా వివరించారు.అంతేకాకుండా పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలను గురించి క్లుప్తంగా వివరించారు. అనంతరం సిడిపిఓ మునికుమారి,సూపర్వైజర్ కవిత లు మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళ రాగులు,సజ్జలు,కొర్రలు, మొదలగు తృణధాన్యాలలో ఐరన్ పిండి పదార్థాలు అధికంగా లభిస్తాయని తెలిపారు. చిరుధాన్యాలను తప్పనిసరిగా మహిళలందరూ స్వీకరించి ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు.గర్భిణీలు,బాలింతలకు చిరుధాన్యాలు ఇతర పోషక ఆహారాల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిడిపిఓ మునికుమారి ,సూపర్వైజర్ కవిత,అంగన్వాడీ టీచర్లు కోమది,రాజేశ్వరి,రూప,భాంతి,బాలింతలు,గర్భిణీలు, అంగనవాడి పిల్లలు పాల్గొన్నారు.







# కన్నుల పండుగగా ధనమ్మ తల్లుల తీర్థ మహోత్సవం..!

**వేలాదిగా తరలివచ్చిన భక్త జన సందోహం**
**భారీ బందోబస్తు నడుమ సాగిన తీర్థ మహోత్సవం**
**మిరుమిట్లు కొలిపే బాణసంచా విద్యుత్ వెలుగులతో ఓరెత్తిన ప్రాంగణం**









కాజులూరు, ఏప్రిల్ 17(శ్రీచక్ర)కాజులూరు మండలం గొల్లపాలెం, కరప మండలం కొంగోడు గ్రామాల సరిహద్దులో వెలసిన శ్రీ ధనమహాలక్ష్మి (ధనమ్మతల్లుల) అమ్మావారికి తీర్థ మహోత్సవం వేలాది మంది భక్త జన సందోహం మధ్య నేత్రపర్వంగా కొనసాగింది. బుధవారం రాత్రి రెండు గ్రామాల్లోనూ కోలసంభరాలు, గారడీ, కోయమేళాలు, పలు సాస్కృ?కతిక కార్యక్రమాలు, గరగ నృత్యాలతో జాతర మహోత్సవాలను నిర్వహించిన భక్తులు గురువారం వేకువ జామునుంచి ఆలయాల వద్ద తీర్థమహోత్సవం సందర్భంగా ధనమ్మతల్లిను దర్శించేందుకు పోటీపడ్డారు. కాకినాడ, రామచంద్రపురం, మండపేట, యానం, కొటిపల్లి తదితర ప్రాంతాలనుంచి అధిక సంఖ్యలో భక్తులు తీర్థ మహోత్సవాలకు వచ్చి అమ్మవారిని ధర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. సుమారు రెండు వందలడబై సంవత్సరాల క్రితం రెండు గ్రామాల సరిహద్దుల్లో శ్రీ ధనమహాలక్ష్మి (ధనమ్మ) అమ్మావారికి రెండు ఆలయాలు నెలకొల్పబడ్డాయి. నాటి నుంచి ఈ రెండు గ్రామాల ప్రజలు ధనమ్మ అమ్మవారిని గ్రామ దేవతగా కొలుస్తూ పూజలు చేస్తున్నారు. ఉదయం ఆరు గంటల నుంచి భక్తుల తాకిడి ప్రారంభమై క్రమేపి ఆలయం వద్ద రద్దీ పెరిగింది. ఎండ తీవ్రతను సైతం లెక్కచెయ్యకుండా భక్తులు దూరప్రాంతాలనుంచి అమ్మవారి ధర్శనానికి వచ్చారు. సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి పది గంటల వరకు భక్తుల రద్దీ ఎక్కువవ్వటంతో కాకినాడ -కోటిపల్లి రోడ్లో కరప మండలం గొర్రిపూడి నుంచి కాజులూరు మండలం ఆర్యావటం వరకూ రహదారి జనసంచారంతో నిండిపోయ్యింది. సుమారు 50 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని. ఉంటారని నిర్వహకుల అంచనా? తీర్థమహోత్సవాల్లో బాగంగా అమ్మవారి ఆలయాలను. పరిసరప్రాంగణల్లోనూ పాకా, పందిళ్లు వేసి విద్యుత్ దీపాలతోనూ, బారీ కటౌట్లతోనూ సుందరంగా అలంకరించారు. భక్తుల సౌకర్యార్థ నిర్వహక కమిటి సభ్యులు తగిన ఏర్పాట్లు చేసారు. గ్రామస్తులు, పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు రహధారి పొడవునా చలివేందాలు ఏర్పాటు చేసి భక్తులకు మజ్జిగా, మంచినీరు సరఫరా చేసారు. రాత్రి ఎనిమిది గంటల నుంచి ఆలయాల వద్ద భారీ ఎత్తున భాణాసంచా కాల్చరు. తీర్థమహోత్సవాల్లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా కరప, గొల్లపాలెం, కొరంగి. ఇంద్రపాలెం. పోలిస్ స్టేషన్ల నుంచి పోలీసు భలగాలు వచ్చి భందోభస్తు నిర్వహించారు. ఆలయాలు కాకినాడ-కోటిపల్లి రహదారిపై ఉండటంతో తీర్థమహోత్సవ సమయంలో ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా వాహనాలను పొలీసులు గొల్లపాలెం పంచాయతి వెనుక రహదారి నుంచి కొంగోడు మీదుగా గొర్రిపూడి వైపునకు మళ్లించారు. కాకినాడ రూరల్ సీఐ డీఎస్ చైతన్యకృష్ణ ఆధ్వర్యంలో గొల్లపాలెం ఎస్సై ఎం మోహన్కుమార్. కరప ఎస్సై సునీత తదితరులు బండోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# నిరుద్యోగ నిర్మూలన కోసం “చంద్రన్న ఉద్యోగ భవన్”

## రాష్ట్రంలోనే తొలిసారిగా ఏప్రిల్ 20న ఏర్పాటుమంత్రి వాసంశెట్టి సుభాష్



రామచంద్రపురం, ఏప్రిల్ 17(శ్రీచక్ర) నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలల సాకారం నిరుద్యోగ నిర్మూలన దిశగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ నూతన కార్యక్రమానికి రాష్ట్రంలో తొలిసారిగా శ్రీకారం చుట్టనున్నారు. తన నియోజకవర్గమైన రామచంద్రపురంలో “చంద్రన్న ఉద్యోగ భవన్” కార్యాలయాన్ని ఈనెల 20న ప్రారంభించి నిరుద్యోగులకు తక్షణం ఉద్యోగ అవకాశం కల్పించే దిశగా ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు 300 కంపెనీలతో అవగాహన ఒప్పందం చేసుకుని పదవ తరగతి నుంచి పీజీ వరకు చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించే దిశగా రాష్ట్రంలోనే తొలిసారిగా “చంద్రన్న ఉద్యోగ భవన్” ఏర్పాటు చేసినట్టు మంత్రి సుభాష్ గురువారం మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తన క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ నిరుద్యోగాన్ని రూపుమాపే ఉన్నత ఆశయంతో, సీఎం చంద్రబాబు ఆశయానికి అనుగుణంగా, ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని తనను అత్యధిక మెజారిటీతో గెలిపించిన రామచంద్రపురం నియోజవర్గ ప్రజల రుణం తీర్చుకునేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. చదువుకుని ఉపాధి అవకాశాలు లేనివారికి ఉపాధి కల్పించడమే ఈ ‘చంద్రన్న ఉద్యోగ భవన్ ‘ కర్తవ్యం అన్నారు. ఈ చంద్రన్న ఉద్యోగ భవన్ నిరంతరం అందుబాటులో ఉండి పనిచేస్తుందన్నారు. నిరుద్యోగులు నేరుగా తమ వివరాలతో ఉద్యోగ భవన్ కు వెళ్లి ఉపాధి అవకాశం పొందవచ్చు అన్నారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ చొరవతో రాష్ట్రానికి సుమారు 8 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయని, వీటి ద్వారా సుమారు మూడు లక్షల ఉద్యోగాల కల్పన జరుగుతుందన్నారు. రాష్ట్రంలో నూతన పరిశ్రమల ఏర్పాటు లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వడివడిగా అడుగులు ముందుకు వేస్తుంది అన్నారు. అలాగే చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు (ఎం ఎస్ ఎం ఈ) ద్వారా నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పిస్తున్నామన్నారు. నిరుద్యోగులు లేని నియోజకవర్గంగా రామచంద్రపురంను తీర్చిదిద్దాలనే ముఖ్య ఆశయంతో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ స్థాపించి ఇప్పటికే పలు జాబ్ మేళాలు, సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్టు మంత్రి సుభాష్ పేర్కొన్నారు .

# ఆధ్యాత్మిక చింతనతో సమస్యలు దూరం..!

## ధనమ్మ తల్లుల తీర్థంలో మంత్రి సుభాష్





కాజులూరు, ఏప్రిల్ 17(శ్రీచక్ర) ఆత్యాత్మిక చింతన తొనే మసిషి సమస్యలకు దూరంగా ఉంటూ మానసిక ప్రశాంతతను పొందగలుగుతాడని రాష్ట్ర కార్మికశాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. గురువారం కాజులూరు మండలం గొల్లపాలెంలో జరిగిన శ్రీ ధనమ్మతల్లుల తీర్థమహోత్సవాల్లో మంత్రి సుభాష్ పాల్గోని అమ్మవారిని దర్శిచుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైందవ సంసృతికి పండుగలు, తీర్థమహోత్సవాలు ఆనవాలుగా నిలుస్తాయన్నారు. ప్రతీ ఒక్కరూ భగవంతునిపట్ల భక్తిభావాలు కలిగి ఉండాలని తద్వారా ఆత్యాత్మిక చింతన కలుగుతుందన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ మంచి జరగాలని అమ్మవారిని కోరుకున్నానన్నారు. స్థానిక నాయకుడు డాక్టర్ చుండ్రు వీర్రాజుచౌదిరి, మండల గౌడాసంఘం అధ్యక్షుడు అంగర కృష్ణ. కోకా హరి తదితర్లు మంత్రి సుభాష్ వెంట అమ్మవారిని దర్శించుకున్నవారిలో ఉన్నారు. అలాగే మంత్రి రాకను తెలుసుకున్న మండలంలో పలువురు కూటమి నేతలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.

# ఎవ్వరిని ఎదగనీయకుండా విశ్వరూపం

ఏలూరు, ఏప్రిల్ 17, మర్రి చెట్టు నీడలో ఏ చెట్టూ ఎదగదంటారు.. అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో వటవృక్షంతో మాజీ మంత్రి విశ్వరూప్ కుటుంబాన్ని ఆ పార్టీలోనే కొందరు నేతలే ఉదాహరణగా చెప్పుకుంటున్న వేళ.. వైసీపీ అధిష్టానం అందరికీ షాక్ ఇచ్చే న్యూస్ విడుదల చేసింది. వైసీపీ అధికారంలో వచ్చిన తరువాత మంత్రి పదవిని దక్కించుకున్న విశ్వరూప్.. ఆ తరువాత మంత్రివర్గ విస్తరణలో వైసీపీలో హేమాహేమీలుగా ముద్ర వేసుకున్న పేర్ని నాని, కొడాలి నాని లాంటి వాళ్లే మంత్రి పదవిని కోల్పోయినా విశ్వరూప్ మాత్రం మళ్లీ మంత్రి పదవిని కాపాడుకోవడమే కాకుండా ఇంకా మంచి పోర్టుపోలియో దక్కించుకున్నారు. పార్టీ టిక్కెట్టు విషయంలో టిక్కెట్టు దక్కించుకున్న విశ్వరూప్ ఓటమి తరువాత వైసీపీ జిల్లా అధ్యక్షునిగా పదవిని సొంతం చేసుకున్నారు. ఇదిలా ఉంటే తాజాగా వైసీపీ విడుదల చేసిన ఓ ప్రకటనలో అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్తగా విశ్వరూప్, అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా ఆయన తనయుడు శ్రీకాంత్‌ను నియమిస్తూ పార్టీ అధినేత జగన్ నిర్ణయం తీసుకోవడం తీవ్ర చర్చనీయాంశం అయ్యింది..ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం అయిన అమలాపురంలో విశ్వరూప్ పార్టీలో ఎస్సీ సామాజికవర్గానికి చెందిన ద్వితీయశ్రేణి నాయకులను ఎవ్వరినీ ఎదగనీయరన్న ఆరోపణలు ఆ పార్టీ నుంచే వినిపిస్తున్నాయి. రేపన్నాక పార్టీలో టిక్కెట్టు రేసులో అడ్డువస్తారన్న ఆలోచనతోనే ఆర్థికంగా, సామాజికంగా బలం ఉన్నవారు ఎవ్వరైనా పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తుంటే ఏదోలా వారిని తన అనుచరగణంతో అడ్డుకట్టవేసే ప్రయత్నం చేస్తుంటారన్న విమర్శలున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలో చురుగ్గా ఉండే దళిత నాయకులకు పోటీచేసే అవకాశం కల్పించకపోవడం, వారిని కలుపుకోకుండా పక్కనపెట్టడం వంటి చర్యలుతో చేదు అనుభవాన్ని చవిచూసిన వారు చాలా సందర్భాల్లో అసంతృప్తిని వ్యక్తం చేసిన సందర్భాలు నియోజకవర్గంలో కనిపించాయి. ఈ కారణంచేతనే చాలా మంది పార్టీని వీడి వేరే పార్టీల్లోకి వెళ్లిపోయారని చెబుతుంటారు. తాజాగా వైసీపీ ప్రకటించిన పార్టీ పదవుల్లో పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్త పదవులు దక్కించుకోవడంపై వైసీపీలోనే అసంతృప్తి జ్వాలలు నివురుగప్పిన నిప్పులా మారాయి.కోనసీమలో దళిత వర్గం నుంచి వైసీపీలో కీలక నేతగా ఉన్న పినిపే విశ్వరూప్ ఆపార్టీ చాలా ప్రాధాన్యతనిస్తూ వచ్చింది. ఈ క్రమంలోనే దళిత వర్గంలోనే చాలా మంది ఔత్సాహిక కీలక నాయకులున్నా వారు కేవలం పార్టీ కార్యకర్తలుగానే మిగిలిపోతున్నామన్నది వారి వాదన కాగా తాజా పరిణామాలను పరిశీలిస్తే కోనసీమలో ఎస్సీ వర్గం నుంచి విశ్వరూప్ కుటుంబం తప్ప వేరే ఆప్షన్ లేదన్నట్లుగా రెండు కీలక పదవులు కట్టబెట్టడం చూస్తే ఇదే ఆలోచనలో ఉందా అన్నది స్పష్టం అవుతుంది. అయితే పార్టీ తీసుకున్న ఈనిర్ణయం పట్లా సొంత పార్టీలోనే విమర్శలు ఎదురవుతున్నాయి.. విశ్వరూప్ తనయుడు శ్రీకాంత్ వాలంటీర్ జనుపల్లి దుర్గాప్రసాద్ అనే వాలంటీరు హత్యకేసులో అభియోగాలను ఎదుర్కొన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితునిగా ఉన్నారు కూడా. అయితే అవేమీ వైసీపీ పట్టించుకోకుండా తాజాగా ప్రకటించిన పదవుల్లో డాక్టర్ శ్రీకాంత్‌కు కీలకమైన అమలాపురం అసెంబ్లీ నియోజవర్గ సమన్వయకర్త పదవిని కట్టబెట్టింది. గత కొన్ని రోజులుగా జిల్లా అధ్యక్షుడ్ని మారుస్తారన్న ప్రచారం జోరుగా సాగినా అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా విశ్వరూప్‌నే కొనసాగిస్తారని, ఆయన తనయుడు శ్రీకాంత్ విషయంలో వాలంటీర్ హత్య కేసు అభియోగాలు అడ్డంకిగా మారతాయని అంతా భావించారు. అయితే వైసీపీ అధిష్టానం నిర్ణయం స్థానికంగా చర్చకు దారితీసింది. మొన్నటి సాధారణ ఎన్నికల్లో అమలాపురం వైసీపీ అసెంబ్లీ టిక్కెట్టు విషయంలో తండ్రీ కొడుకుల మధ్య వార్ నడిచిందని గుసగుసలు వినిపించాయి. ఒక దశలో తన తండ్రి అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా టిక్కెటు తనకే కేటాయించాలని శ్రీకాంత్ కోరినట్లు వార్తలు వచ్చాయి. అయితే అమలాపురంలో పోటీచేసేది నేనే అంటూ విశ్వరూప్ ప్రకటించడంతో ఆ వివాదం సద్దుమణిగింది. అయితే ఆ తరువాత శ్రీకాంత్ నియోజకవర్గానికి దూరం అయ్యారు. అయితే దీనిపై కూడా పలు విమర్శలు వచ్చాయి. తండ్రికి అమలాపురం, కుమారునికి పి.గన్నవరం టిక్కెట్టు కేటాయిస్తారనే ఈతరహా మైండ్ గేమ్ ఆడారన్న గుసగుసలు వినిపించాయి..

# ఏబీవీ లెక్కేంటో...

కాకినాడ, ఏప్రిల్ 17, 2019 ఎన్నికలకు ముందు విశాఖ ఎయిర్ పోర్టులో వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డిపై జరిగిన కోడికత్తి దాడి కేసుపై కొత్త రాజకీయం ప్రారంభమయింది. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు అమలాపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కోడికత్తి శీను కుటుంబాన్ని పరామర్శించారు. శీను తప్పు చేసి ఉండవచ్చు కానీ.. జగన్ మోహన్ రెడ్డి వైఖరి వల్ల ఆ కుటుంబం తీవ్రంగా నష్టపోయిందన్నారు. ఈ అంశంపై వైఎస్ఆర్‌సీపీకి చెందిన పత్రికలో ఓ కథనం వచ్చింది. జగన్ కోడికత్తి శీను దాడి చేసినప్పుడు ఇంటలిజెన్స్ చీఫ్ గా ఏబీవీనే ఉన్నారు. జగన్ పై కోడికత్తి దాడి వెనుక ఆయన ఉన్నారని ఇదే సాక్ష్యమని.. ఆరోపించింది. వైసీపీ నేత గడికోట శ్రీకాంత్ రెడ్డి కూడా అదే ప్రకటన చేశారు. వెంటనే ఏబీ వెంకటేశ్వరరావు సోషల్ మీడియాలో స్పందించారు. జగన్ పై జరిగిన కోడికత్తి దాడి కేసు గురించి, శీనుకు జరిగిన అన్యాయం గురించి, విచారణ గురించి మొత్తం చర్చించడానికి తాను రెడీ అయినా.. అది సాక్షి టీవీలో అయినా సరే సిద్ధమని ప్రకటించారు. జగన్ పై కోడికత్తితో జనపల్లి శ్రీనివాసరావు దాడి చేసినప్పుడు కేసును రాష్ట్ర పోలీసులు దర్యాప్తు చేశారు. అయితే అప్పట్లో పోలీసులపై నమ్మకం లేదని కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఇవ్వాలని జగన్ , వైసీపీ తరపున హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ విచారణ జరుగుతున్న సమయంలోనే కేంద్రం తాము నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ తో దర్యాప్తు చేయిస్తామని తెలిపింది. దాంతో కేసు ఏపీ పోలీసుల నుంచి ఎన్ఐఏకు బదిలీ అయింది. ఎన్ఐఏ సహజంగా.. జాతీయ భద్రతతో సంబంధం ఉన్న కీలక కేసుల్నే చూస్తుంది. ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టు తహవ్వూర్ రాణాను అమెరికా నుంచి తీసుకు వచ్చేలా ఏళ్ల తరబడి ప్రయత్నించి సక్సెస్ అయిన ఇప్పుడు ప్రశ్నిస్తోంది. అలాంటి ఎన్ఐఏ.. జగన్ పై దాడి కేసును సమగ్రంగా పరిశోధించింది. కోడికత్తి శీను దాడి చేయడానికి ఎవరూ పురికొల్పలేదని తేల్చారు. అయితే ఎనఐఏ లాంటి దిగ్గజ సంస్థ దర్యాప్తులో నిజాలు తేలలేదని వైఎస్ఆర్‌సీపీఆరోపిస్తోంది. జగన్ బాధితుడిగా సాక్ష్యం చెప్పడానికి కూడా కోర్టుకు హాజరు కావడం లేదు. దీనిపై తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఆరేళ్లకుపైగా జనపల్లి శ్రీనివాసరావు జైలుకే పరిమితమయ్యారు. జగన్ వీరాభిమాని అయిన జనపల్లి శీను జగన్ కు భారీ మెజార్టీ రావడానికి.. సానుభూతి వచ్చేలా దాడి చేశానని చెబుతూ వస్తున్నారు. కానీ ఆయనపై వైసీపీ నేతలకు మాత్రం అభిమానం లేదు. ఆయన టీడీపీ కుట్ర కారణంగా దాడి చేశారని నమ్ముతున్నారు.

# చెల్లెమ్మకు దారేది...

కడప, ఏప్రిల్ 17,వైఎస్ షర్మిల పయనమెటో తెలియడం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఉండి ఆమెకు రాజకీయంగా ఎలాంటి పదవి లభించే అవకాశాలు కనిపించడం లేదు. దేశంలో ఇండి కూటమి వచ్చే సంకేతాలు అస్సలు కనిపించడం లేదు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ లో కూడా కాంగ్రెస్ ఇక కోలుకునే పరిస్థితి లేదు. నాయకులు లేరు. క్యాడర్ లేని పార్టీని ప్రజలు ఆదరించరన్నది అందరికీ తెలిసిందే. మరొక వైపు వైఎస్ షర్మిల నాయకత్వంపై ఉన్న నేతల్లోనూ అసంతృప్తి నెలకొంది. ఆమె మీడియాకు మాత్రమే పరిమితమవుతున్నారని, పీసీసీ చీఫ్ గా పార్టీ బలోపేతానికి ఎలాంటిచర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు బలంగా వినిస్తున్నాయి. అనేక మంది కాంగ్రెస్ నేతలు ఇప్పటికే పార్టీని వీడి వెళ్లిపోతున్నారు.. అప్పుడప్పుడు హైదరాబాద్ నుంచి విజయవాడకు రావడం వైఎస్ జగన్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేయడం, చంద్రబాబు ప్రభుత్వంపై నామమాత్రపు ఆరోపణలకు దిగుతూ ఆమె మమ అనిపించేస్తున్నారు. ఇప్పటికే ముఖ్యమైన నేతలందరూ పార్టీని వదిలి వెళ్లిపోయారు. సొంత జిల్లాలోనూ ఆమెకు గ్రిప్ దొరకడం లేదు. గత ఎన్నికల్లో జగన్ ను ఓడించగలిగానన్న తృప్తి మినహాయించి ఆమెకు రాజకీయంగా ఒరిగిందేమీ లేదు. కాంగ్రెస్ పార్టీలో తన తెలంగాణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని విలీనం చేసినప్పుడు రాజ్యసభ పదవి ఇస్తామని చెప్పారన్న ప్రచారం జరిగింది. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ హామీ మేరకే షర్మిల ఈ స్టెప్ తీసుకున్నారని కూడా చెబుతారు. అయితే ఇప్పుడు వైఎస్ షర్మిలను కేంద్ర నాయకత్వం కూడా పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు. డీకే శివకుమార్ ను ఇటీవల కలసినప్పుడు కూడా ఆయన కూడా రాజ్యసభ విషయంలో తన నిస్సహాయతను వ్యక్తం చేసినట్లు సమాచారం. ఏమీలేని రాష్ట్రంలో చీఫ్ గా ఉన్న నేతకు రాజ్యసభ పదవి ఇవ్వడం అనవసరమని బహుశ కేంద్ర నాయకత్వం భావించి ఉండవచ్చు. కాంగ్రెస్ లో సీనియర్ నేతలు అనేక మంది ఉన్నారు. రాహుల్ గాంధీ, సోనియాకు అత్యంత ఆప్తులైన నేతలు అనేక మంది పెద్దల సభలో తమకు స్థానం దక్కుతుందని భావిస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో టెన్ జన్ పథ్ వైఎస్ షర్మిల వైపు చూసే అవకాశాలు కనిపించడం లేదు. ఇప్పుడు కాదు కదా.. వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ లో కనీసం ఒక్క స్థానాన్ని కూడా గెలుచుకునే అవకాశాలు కనిపించడం లేదు.

# రద్దు చేస్తే... ప్రయాణం సాగేదెలా...



అనంతపునం, ఏప్రిల్ 17, దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని గుంతకల్ డివిజన్‌లో ధర్మవరం స్టేషన్ వద్ద యార్డ్ రీ మోడలింగ్ పనులు జరుగుతున్నాయి. దాని కారణంగా కీలక రైళ్లను రోజుల తరబడి దక్షిణ మధ్య రైల్వే శాఖ రద్దు చేసింది. అలాగే మరికొన్ని రైళ్ల రూట్ మార్చింద. కొన్నింటిని పాక్షికంగా రద్దు చేశారు.

1) 57403- తిరుపతి -గుంతకల్ ట్రైన్ 16.04.25 నుంచి 18.05.25 వరకు రద్దు చేశారు.2) 57404- గుంతకల్ -తిరుపతి ట్రైన్ 15.04.25 నుంచి 19.05.25 వరకు రద్దు చేశారు. 3) 57405 - తిరుపతి - కదిరి దేవరపల్లి ట్రైన్-15.04.25 నుంచి 16.05.25 వరకు రద్దు చేశారు.4) 57406- కదిరి దేవరపల్లి - తిరుపతి ట్రైన్ 15.04.25 నుంచి 17.05.25 వరకు రద్దు చేశారు. 5) 06595- ఖాజీ బెంగళూరు -ధర్మవరం ట్రైన్ 05.05.25 నుంచి 17.05.25 వరకు రద్దు చేశారు. 6) 06596- ధర్మవరం -ఖాజీ బెంగళూరు ట్రైన్ 05.05.25 నుంచి 17.05.25 వరకు రద్దు చేశారు. 7) 77213-గుంతకల్ - హిందూపూర్ ట్రైన్ 04.05.25 నుంచి 17.05.25 వరకు రద్దు చేశారు.8) 77214- హిందూపూర్ - గుంతకల్ ట్రైన్ 05.05.25 నుంచి 18.05.25 వరకు రద్దు చేశారు.9) 12765-తిరుపతి -అమరావతి ట్రైన్ మే నెల 06,10,13,17 తేదీల్లో రద్దు చేశారు.10) 12766-అమరావతి -తిరుపతి ట్రైన్ మే నెల 05,08,12,15 తేదీల్లో రద్దు చేశారు. 11) 16571- యశ్వంత్ పూర్ - బీదర్ ట్రైన్ మే నెల 12,13,15 తేదీల్లో రద్దు చేశారు.12) 16572-బీదర్ -యశ్వంత్‌పూర్ ట్రైన్ మే నెల 12,13,14,16 తేదీల్లో రద్దు చేశారు.13) 16583-యశ్వంత్ పూర్ -లాతూర్ ట్రైన్ మే నెల 14,16, 17 తేదీల్లో రద్దు చేశారు.14) 16584-లాతూర్ -యశ్వంత్‌పూర్ ట్రైన్ మే నెల 15వ తేదీన రద్దు చేశారు. 15) 11311- సోలాపూర్-హస్సన్ ట్రైన్ 11.05.25 నుంచి 16.05.25 వరకు రద్దు చేశారు.16) 11312-హస్సన్ -సోలాపూర్ ట్రైన్ 12.05.25 నుంచి 17.05.25 వరకు రద్దు చేశారు.

పాక్షికంగా రద్దు అయిన రైళ్లు

1)17247-నర్సాపూర్ -ధర్మవరం ట్రైన్ 15.04.25 నుంచి 16.05.25 వరకు కదిరి స్టేషన్ వరకే వెళుతుంది2) 17248 ధర్మవరం- నర్సాపూర్ ట్రైన్ 16.04.25 నుంచి 17.05.25 వరకు- కదిరి నుంచి బయల్దేరుతుంది.3) 17215- మచిలీపట్నం -ధర్మవరం- ట్రైన్ 01.05.25 నుంచి 16.05.25 వరకు - అనంతపురం స్టేషన్ వరకు మాత్రమే వెళుతుంది.4) 17216- ధర్మవరం -మచిలీపట్నం ట్రైన్ 02.05.25 నుంచి 17.05.25 వరకు అనంతపురం స్టేషన్ నుంచి బయలుదేరుతుంది

పాక్షికంగా రద్దు అయిన రైళ్లు1) 17247-నర్సాపూర్ -ధర్మవరం ట్రైన్ 15.04.25 నుంచి 16.05.25 వరకు - కదిరి స్టేషన్ వరకే వెళుతుంది2) 17248- ధర్మవరం-నర్సాపూర్ ట్రైన్ 16.04.25 నుంచి 17.05.25 వరకు - కదిరి నుంచి బయల్దేరుతుంది.3) 17215- మచిలీపట్నం -ధర్మవరం ట్రైన్ 01.05.25 నుంచి 16.05.25 వరకు - అనంతపురం స్టేషన్ వరకు మాత్రమే వెళుతుంది.4) 17216- ధర్మవరం -మచిలీపట్నం ట్రైన్ 02.05.25 నుంచి 17.05.25 వరకు అనంతపురం స్టేషన్ నుంచి బయలుదేరుతుందిదారి మళ్లించిన ట్రైన్స్ ఇవే

1) 16331 ఊటు ముంబై -త్రివేండ్రం ట్రైన్ -04.05.25,11.05.25 తేదీల్లో గుంతకల్, అనంతపూర్, ధర్మవరం, హిందూపూర్ బదులుగా గుత్తి, రేణిగుంట మీదుగా వెళుతుంది2) 07605 తిరుపతి -అకోలా ట్రైన్ 09.05,25,16.05.25 తేదీల్లో తిరుపతి, పాకాల, ధర్మవరం, గుత్తి బదులుగా తిరుపతి,రేణిగుంట, గుత్తి స్టేషన్‌లపై నుంచి వెళుతుంది.3) 07606- అకోలా -తిరుపతి ట్రైన్ మే 04,11 తేదీల్లో గుత్తి, ధర్మవరం, పాకాల బదులు గుత్తి, రేణిగుంట మీదుగా తిరుపతి వెళుతుంది.4) 12770- సికింద్రాబాద్ -తిరుపతి ట్రైన్ మే నెల 06,09,13,16 తేదీల్లో గుత్తి, ధర్మవరం,పాకాల బదులు గుత్తి, రేణిగుంట మీదుగా తిరుపతి చేరుకుంటుంది.

5) 12769-తిరుపతి- సికింద్రాబాద్ -తిరుపతి ట్రైన్ మే నెల 05,09,12,16 తేదీల్లో పాకాల, ధర్మవరం బదులు రేణిగుంట, గుత్తి మీదుగా వెళుతుంది6)12731-తిరుపతి- సికింద్రాబాద్ -తిరుపతి ట్రైన్ మే నెల 08,11,15 తేదీల్లో పాకాల, ధర్మవరం బదులు రేణిగుంట, గుత్తి మీదుగా వెళుతుంది


7) 12732- సికింద్రాబాద్ -తిరుపతి ట్రైన్ మే నెల 07,10,14 తేదీల్లో గుత్తి, ధర్మవరం,పాకాల బదులు గుత్తి, రేణిగుంట మీదుగా తిరుపతి చేరుకుంటుంది.

8) 07191-కాచిగూడ-మదురై ట్రైన్ మే నెల 5,12 తేదీల్లో గుత్తి, ధర్మవరం, పాకాల, తిరుపతి బదులు గుత్తి, రేణిగుంట, తిరుపతి, పాకాల మీదుగా వెళుతుంది.9) 07192- మదురై-కాచిగూడ ట్రైన్ మే నెల 7,14 తేదీల్లో తిరుపతి, పాకాల, ధర్మవరం, గుత్తి బదులు పాకాల, తిరుపతి, రేణిగుంట, గుత్తి మీదుగా వెళుతుంది10) 16339 ఊటు ముంబై- నాగర్ కోయిల్ ట్రైన్ మే నెల 6,7,8,10,13,14,15 తేదీల్లో గుంతకల్, అనంతపురం, ధర్మవరం, పాకాల, తిరుపతి బదులు గుంతకల్, గుత్తి, రేణిగుంట, తిరుపతి, పాకాల మీదుగా వెళుతుంది11) 16340-నాగర్ కోయిల్-మదురై ట్రైన్ మే నెల 5,6,7,9,12,13,14,16 తేదీల్లో తిరుపతి,పాకాల, ధర్మవరం, అనంతపురం, గుంతకల్ బదులు తిరుపతి, రేణిగుంట,గుత్తి మీదుగా వెళుతుంది12) 22715-కాచిగూడ-మదురై ట్రైన్ మే నెల 10,17 తేదీల్లో గుత్తి, ధర్మవరం, పాకాల, తిరుపతి బదులు డోన్, రేణిగుంట, తిరుపతి, పాకాల మీదుగా వెళుతుంది13) 22716-మదురై-తిరుపతి ట్రైన్ మే నెల 4,11 తేదీల్లో తిరుపతి, పాకాల, ధర్మవరం, గుత్తి బదులు తిరుపతి, రేణిగుంట, డోన్ మీదుగా వెళుతుంది14) 16591- హుబ్బిలి-మైసూర్ ట్రైన్ 15.05.25 నుంచి 20.05.25 వరకూ గుంతకల్, అనంతపురం, ధర్మవరం బదులు బళ్లారి, రాయదుర్గ్,యశ్వంతపూర్ మీదుగా వెళుతుంది15) 16592- మైసూర్- హుబ్బిలి ట్రైన్ 11.05.25 నుంచి 17.05.25 వరకూ ధర్మవరం, అనంతపురం,గుంతకల్, బదులు యశ్వంతపూర్, రాయదుర్గ్, బళ్లారి మీదుగా వెళుతుంది.16) 12592-యశ్వంత్ పూర్-గోరఖ్ పూర్ ట్రైన్ మే నెల 12న యశ్వంత్‌పూర్, ఎలహంక,ధర్మవరం, అనంతపురం, గుంతకల్ బదులు యశ్వంత్ పూర్, గుంతకల్,బళ్లారి, రాయచూరు మీదుగా వెళుతుంది.17) 22831-హౌరా యశ్వంత్ పూర్ ట్రైన్ మే నెల 14న డోన్, గుత్తి, అనంతపురం, ధర్మవరం బదులు డోన్, గుంతకల్, బళ్లారి మీదుగా వెళుతుంది.18) 16532 - ఖాజీ బెంగుళూరు-అజ్మీర్ ట్రైన్ మే నెల 16న యస్వంత్ పూర్, ధర్మవరం,గుంతకల్, బళ్లారి బదులు యశ్వంత్ పూర్, బళ్లారి, హుబ్బిలి మీదుగా వెళుతుంది.19) 16531 అజ్మీర్- ఖాజీ బెంగుళూరు- ట్రైన్ మే నెల 12న బళ్లారి,గుంతకల్, ధర్మవరం, యశ్వంత్ పూర్ బదులు హుబ్బిలి, బళ్లారి, యశ్వంత్ పూర్ మీదుగా వెళుతుంది.20) 16533- భగత్ కీ కోఠీ - ఖాజీ బెంగుళూరు ట్రైన్ మే నెల 14న బళ్లారి, గుంతకల్, అనంతపురం, ధర్మవరం, హిందూపూర్, యశ్వంత్‌పూర్ బదులు హుబ్బిలి, బళ్లారి, రాయిదుర్గ్ మీదుగా వెళుతుంది21) 22602- సాయి నగర్ షిర్డీ-చెన్నై సెంట్రల్ ట్రైన్ మే నెల 16 న గుంతకల్, అనంతపురం, ధర్మవరం, హిందూపూర్, ఎలహంక, కృష్ణరాజపురం బదులు రేణిగుంట, గుత్తి మీదుగా వెళుతుంది.

22) 16332- త్రివేండ్రమ్ - ఊటు ముంబై మే నెల 10 కృష్ణ రాజపురం, ధర్మవరం బదులు రేణిగుంట, గుత్తి మీదుగా వెళుతుంది.

# గంటాకు వార్నింగ్...

విశాఖపట్టణం, ఏప్రిల్ 17,వెమ్మెల్యే గంటా శ్రీనివాసరావుపై టీడీపీ అధినాయకత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. గంటా శ్రీనివాసరావు చేసిన ట్వీట్ ఆంధ్రప్రదేశ్ పరువు తీసేలా ఉందని టీడీపీ అధినాయకత్వం అభిప్రాయ పడింది. నిన్న గంటా శ్రీనివాసరావు చేసిన ట్వీట్ వైరల్ గా మారింది. “ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధాని విశాఖ నుంచి ఆంధ్రప్రదేశ్ పరిపాలన రాజధాని అమరావతి చేరాలంటే తెలంగాణ రాజధాని హైదరాబాద్ మీదుగా వెళ్లాల్సి రావడం బాధాకరం.ఉదయం 8 గంటలకు విశాఖ ఎయిర్ పోర్టు వచ్చిన



నేను విమానంలో హైదరాబాద్ ఎయిర్ పోర్టుకు చేరి అక్కడినుంచి విజయవాడ విమానం క్యాచ్ చేసి గన్నవరం ఎయిర్ పోర్టులో దిగేసరికి మధ్యాహ్నం 1 గంట అయ్యింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారితో సాయంత్రం సమావేశం కావడానికి విశాఖ నుంచి బయలుదేరిన సీఐఐ, ఫిక్కీ వంటి ట్రేడ్ ప్రతినిధులు కూడా నాలానే హైదరాబాద్ మీదుగా విజయవాడ చేరారు. విశాఖ - విజయవాడ మధ్య ఉదయం వేళల్లో నడిచే రెండు విమానాలు రద్దు చేయడంతో ఈ పరిస్థితి వచ్చింది. దురదృష్టవశాత్తు ఈరోజు మంగళవారం కావడంతో వందేభారత్ రైలు కూడా లేకపోవడంతో రెండు విమానాలు మారి విజయవాడ చేరాల్సి వచ్చింది. ఇది విశాఖ విమాన ప్రయాణీకుల దుస్థితి” అంటూ ట్వీట్ చేశారు.అయితే ఈ ట్వీట్ పై టీడీపీ అధినాయకత్వం గుర్రుగా ఉంది. ఆంధ్రప్రదేశ్ లో అధికారంలో ఉన్న సొంత పార్టీపై ఇలాంటి ట్వీట్లు చేయడం ఏంటని టీడీపీ నాయకత్వం ప్రశ్నిస్తుంది.

# కరకట్ట గెస్ట్ హౌస్ లలో ఏం జరుగుతున్నాయి...

విజయవాడ, ఏప్రిల్ 17,ఆంధ్రప్రదేశ్ అధికార వర్గాల మధ్య నెలకొన్న విభేదాలు ముదిరి పాకాన పడ్డాయి. ఈ క్రమంలో ఒకరిపై ఒకరు పట్టు సాధించే క్రమంలో జరుగుతున్న పరిణామాలు ప్రభుత్వానికి తలవొంపులు తెచ్చేవిగా మారుతున్నాయి. నిఘా వర్గాలకు తెలిసినా పూర్తి స్థాయి సమాచారాన్ని ఉన్నత స్థాయిలో నివేదించక పోవడంతో ప్రభుత్వ ప్రతిష్ట మసకబారుతోందనే విమర్శలు ఉన్నాయి. .ఏపీ ముఖ్యమంత్రి ఉండవల్లి నివాసానికి కూతవేటు దూరంలో. కరకట్ట వెంబడి ఉన్న కొన్ని గెస్ట్‌హౌస్‌ల్లో జరుగుతున్న కార్యకలాపాలపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని సార్లు అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. వీటిలో జరుగుతున్న పార్టీల్లో ఇటీవల ఓ ఉన్నతాధికారిని హనీ ట్రాప్ చేశారనే వార్తల నేపథ్యంలో పార్టీల వ్యవహారం వెలుగులోకి వచ్చింది.కృష్ణా కరకట్ట వెంబడి ఉన్న కొన్ని గెస్ట్‌హౌస్‌లతో పాటు, మంగళగిరి ప్రాంతంలో వారాంతాల్లో ఉన్నత స్థాయి అధికారుల కోసం ఏర్పాటు చేస్తున్న పార్టీల వ్యవహారం తాజాగా వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వంలో ఉన్నత స్థాయిలో పనులు చక్కబెట్టే పవర్ బ్రోకర్లు వీటిని నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.కృష్ణానది వెంబడి ఉన్న గెస్ట్‌హౌస్‌లతో పాటు స్విమ్మింగ్ పూల్స్, శిక్షణా కేంద్రాలు ఉన్నాయి. కొందరు ఉన్నతాధికారులు వ్యాయామం కోసం, విరామ సమయాల్లో ఇక్కడ సేదతీరుతున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో కొద్ది రోజుల క్రితం జరిగిన పార్టీపై ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి.అర్థరాత్రి వరకు సాగిన ఈ పార్టీ వీడియోలను కొందరు సేకరించి ప్రభుత్వానికి చేరవేశారు. ఇదంతా పథకం ప్రకారం జరిగిందనే ఆరోపణలు కూడా ఉన్నాయి. కరకట్ట వెంబడి ఉన్న వనంలో జరిగిన పార్టీపై నిఘా వర్గాలు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడంతో కొందరు అధికారుల బదిలీలు జరిగాయి.మరోవైపు పథకం ప్రకారం పార్టీకి ఆహ్వానించి తనను బలి చేశారని ప్రభుత్వ ఆగ్రహానికి గురైన అధికారి సన్నిహితుల వద్ద వాపోతున్నారు. ఇదంతా కుట్రలో భాగంగా జరిగిందని ఆయన చెబుతున్నారు.కరకట్ట పార్టీలో పాల్గొన్న వారి వ్యవహార శైలిపై ప్రభుత్వం ఆగ్రహంతో ఉన్నా అక్కడ జరిగిన పార్టీ, దాని నిర్వాహకులపై ఎలాంటి చర్యలు లేకపోవడంపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.ముఖ్యమంత్రి నివాసానికి చేరువలో తరచూ ఈ తరహా కార్యక్రమాలు జరుగుతున్నా వాటిని కట్టడి చేయక పోవడం వెనుక గుట్టు అంతు చిక్కడం లేదు. ప్రభుత్వంలో కీలక స్థానాల్లో ఉన్న అధికారులకు వల వేసి వారిని ఉచ్చులోకి దించుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వ శాఖల్లో త పనులు చక్కబెట్టుకోడానికి వారిని ప్రలోభాలకు గురి చేసి పబ్బం గడుపుకుంటున్నారని ప్రచారం జరుగుతోంది.ఇటీవల కృష్ణా తీరంలో జరిగిన పార్టీపై ప్రభుత్వం తీవ్రంగానే స్పందించినా అక్కడ ఏమి జరిగిందో బయటకు పొక్కనివ్వకుండా జాగ్రత్త పడ్డారు. పార్టీలో మద్యానికి మాత్రమే పరిమితమయ్యారా, చట్ట విరుద్ధమైన పనులకు పాల్పడ్డారా అనే దానిపై స్పష్టత రాలేదు. చట్ట విరుద్ధమైన కార్యక్రమాలు జరిగితే ఘటన జరిగిన ప్రదేశంలో పోలీసులు ఏం చర్యలు చేపట్టారనే దానిపై కూడా స్పష్టత లేదు.

ఈ తరహా కార్యక్రమాల నిర్వాహకుల్ని కట్టడి చేస్తున్న దాఖలాలు కూడా లేవు. హై ప్రొఫైల్ వ్యక్తుల కనుసన్నల్లో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.ఏపీలో కొందరు అధికారుల తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చినా అవి ముఖ్యమంత్రి వరకు చేరడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. కొందరు అధికారులు సన్నిహితులతో కలిసి వసూళ్లకు పాల్పడుతున్నారంటూ ఇటీవల పత్రికల్లో కథనాలు సైతం వెలువడ్డాయి.ఈ క్రమంలో అవినీతి ఆరోపణలు వచ్చిన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం కూడా చర్చనీయాంశంగా అయ్యింది. కొందరు అధికారుల భార్యలు విజయవాడ నగరంలోని స్టార్ హోటళ్లలో ప్రత్యేకంగా కార్యాలయాలను, బొటిక్‌లు నిర్వహిస్తూ ప్రభుత్వ పనులు చక్కబెడుతున్నారని ప్రతి పనికి రేట్ ఫిక్స్ చేసి వసూలు చేస్తున్నట్టు ప్రచారం జరిగింది.ఆరేడుగురు అధికారులపై తీవ్రమైన అవినీతి ఆరోపణలు వచ్చినా, ఎలాంటి చర్యలు తీసుకోకుండా వారికి క్లీన్ చిట్ ఇచ్చేశారని ఐఏఎస్ అధికారులు గుర్తు చేస్తున్నారు. 2018లో ఓ అధికారి క్రమశిక్షణా రాహిత్యంపై అప్పటి డీజీపీ ఠాకూర్ నివేదిక ఇచ్చినా వాటిపై చర్యలు తీసుకోలేదని, నివేదికలో ఉన్న ఆరోపణల్ని వ్యక్తిగత అంశాలుగా పరిగణించి వదిలేశారని సదరు అధికారి ఇప్పుడు కీలక బాధ్యతల్లో ఉన్నారని, వ్యక్తిగత అలవాట్ల ఆధారంగా కొందరిని టార్గెట్ చేయడం ఏమిటనే చర్చ జరుగుతోంది.

# స్పోర్ట్స్ న్యూస్

## బీసీసీఐ షాకింగ్ నిర్ణయం..! అభిషేక్ నాయర్, దిలీప్‌పై వేటు..?



భారత క్రికెట్ నియంత్రణ మండలి షాకింగ్ నిర్ణయం తీసుకున్నది. అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్, ఫీల్డింగ్ కోచ్ దిలీప్‌ను తప్పించింది. ఆస్ట్రేలియా వేదికగా జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా ఘోర పరాజయం పాలైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇద్దరిని తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు జాతీయ మీడియా పేర్కొంది. ఆస్ట్రేలియాలో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత్ 1-3 తేడాతో ఘోర పరాజయం పాలైన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే బ్యాటింగ్ కోచ్‌గా వ్యవహరించిన అభిషేక్ నాయర్‌కు ఉద్వాసన పలకాలని బోర్డు నిర్ణయించినట్లు జాతీయ మీడియా నివేదిక పేర్కొన్నారు. అయితే, ఈ వ్యవహారంపై ఇప్పటి వరకు బీసీసీఐ అధికారికంగా స్పందించలేదు. ఎనిమిది నెలల కిందట గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన సమయంలో అభిషేక్ నాయర్‌ను అసిస్టెంట్ కోచ్‌గా బీసీసీఐ నియమించింది. తాజాగా నాయర్‌ను అసిస్టెంట్ కోచ్ బాధ్యతల నుంచి తప్పించింది. ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్‌తో పాటు స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ కోచ్ సోహమ్ దేశాయ్‌లను సైతం తొలగించినట్లు తెలుస్తున్నది. 2024 టీ20 ప్రపంచకప్ తర్వాత రాహుల్ ద్రవిడ్ పదవీకాలం ముగిసిన తర్వాత బీసీసీఐ గంభీర్‌ను హెడ్‌కోచ్‌గా నయమించింది. కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టుకు గంభీర్ మెంటార్‌గా వ్యవహరించిన విషయం తెలిసిందే. ఆ జట్టులో పని చేసిన అభిషేక్ నాయర్, ర్యాన్ టెన్ డోస్చాట్‌ను గంభీర్ సపోర్టింగ్ స్టాఫ్‌గా తీసుకున్నాడు. మోర్నే మోర్కెల్ లక్నో సూపర్ జెయింట్స్‌లో గంభీర్‌తో కలిసి పనిచేశాడు. ద్రవిడ్ పదవీకాలం నుంచి దిలీప్ ఫీల్డింగ్ కోచ్‌గా పని చేశాడు. అయితే, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ సిరీస్‌లో ఘోర పరాజయం తర్వాత అభిషేక్ పనితీరుపై ప్రశ్నలు తలెత్తాయి. ఈ క్రమంలో బీసీసీఐ టీమిండియా ఏ కోచ్ సితాన్షు కొటక్‌ను బ్యాటింగ్ కోచ్‌గా నియమించింది. ఆ తర్వాత టీమిండియా చాంపియన్స్ ట్రోఫీని గెలిచింది. ఆ సమయంలోనూ అభిషేక్, ర్యాన్ టెన్, మోర్కెల్, దిలీప్ కూడా జట్టు సిబ్బందిగా కొనసాగారు. తాజాగా అభిషేక్, దిలీప్, సోహంను తొలగించగా.. మిగతా వారు కొనసాగనున్నారు. ప్రస్తుతానికి, టి దిలీప్ స్థానంలో అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డోస్చేట్ తాత్కాలికంగా ఫీల్డింగ్ కోచ్ బాధ్యతలను నిర్వర్తించనున్నాడు. నాయర్, దిలీప్ స్థానంలో ఎవరిని నియమిస్తారన్నది తెలియరాలేదు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఓటమి తర్వత టెస్టుల్లో భారత జట్టు ప్రదర్శన విషయంలో బీసీసీఐపై ఒత్తిడి ఉన్నది. బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లో ఓటమి, స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో 3-0తో ఓటమి చెందింది. ఈ క్రమంలో బీసీసీఐ భారత జట్టు ప్రదర్శనను ఎలా మెరుగుపరచాలనే కసరత్తు మొదలు పెట్టింది. మరో వైపు రెండు, సిరీస్‌లలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి సరైన ఆటతీరు కనబరచకపోవడంతో విమర్శలకు గురయ్యారు. ఆస్ట్రేలియా పర్యటనలో రోహిత్ మూడు మ్యాచ్‌ల్లోని ఐదు ఇన్నింగ్స్‌లలో 6.20 సగటుతో 31 పరుగులు మాత్రమే చేయగలిగాడు. కోహ్లి ఐదు మ్యాచ్‌ల్లో తొమ్మిది ఇన్నింగ్స్‌ల్లో 23.75 సగటుతో 190 పరుగులు చేశాడు. న్యూజిలాండ్ సిరీస్‌లోనూ ఇద్దరు ఆకట్టుకోలేకపోయారు. ఈ క్రమంలో టెస్టుల్లో టీమిండియా జట్టును బలోపేతం చేయాలని బీసీసీఐ నిర్ణయించింది. ఐపీఎల్ ముగిసిన తర్వాత టీమిండియా ఇంగ్లాండ్‌లో పర్యటించనున్నది. ఐదు టెస్టుల సిరీస్ ఆడనున్నది. జూన్ 50 నుంచి సిరీస్ ప్రారంభమవుతుంది. మొదటి టెస్ట్ జూన్ 20 నుంచి లీడ్స్‌లో, రెండవ టెస్ట్ జూలై 2 నుంచి బర్మింగ్‌హామ్‌లో, మూడవ టెస్ట్ జూలై 10 నుంచి లండన్‌లో, నాల్గవ టెస్ట్ జూలై 23 నుంచి మాంచెస్టర్‌లో, ఐదవ టెస్ట్ జూలై 31 నుంచి కెన్నింగ్టన్ ఓవల్‌లో జరుగుతాయి. జూన్ 20 నుంచి ఇంగ్లాండ్‌తో సిరీస్‌కు ముందు కొత్త సహాయక సిబ్బందిని నియమించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది.

## పంజాబ్‌తో తలపడే ఆర్‌సీబీ తుది జట్టు ఇదే!

ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) మరో ఆసక్తికర పోరుకు సిద్దమైంది. బెంగళూరు వేదికగా శుక్రవారం జరిగే మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌తో ఆర్‌సీబీ అమీతుమీ తేల్చుకోనుంది. 6 మ్యాచ్‌ల్లో 4 విజయాలు సాధించిన ఆర్‌సీబీ మంచి జోష్‌లో ఉంది. కానీ ఇతర వేదికలపై విజయాలు సాధిస్తున్న ఆర్‌సీబీ.. సొంత మైదానంలో మాత్రం తేలిపోతుంది. ఇప్పటి వరకు చిన్నస్వామి వేదికగా ఆడిన రెండు మ్యాచ్‌ల్లో ఓటమిపాలైంది. పంజాబ్‌ను ఓడించి సొంతగడ్డపై విజయం సాధించాలనే పట్టుదలతో ఆర్‌సీబీ ఉంది. మరోవైపు పంజాబ్ కింగ్స్ సైతం 6 మ్యాచ్‌ల్లో 4 విజయాలు సాధించింది. కేకేఆర్‌తో 111 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కాపాడుకొని నయా చరిత్రను లిఖించిన పంజాబ్.. రెట్టించిన ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగుతోంది. ఈ క్రమంలో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. బెంగళూరు వేదికగా జరిగిన గత రెండు మ్యాచ్‌ల్లో పిచ్ స్లోగా ఉంది. బ్యాటింగ్‌కు కష్టమైంది. కానీ తాజా మ్యాచ్‌కు బ్యాటింగ్ పిచ్‌ను రెడీ చేసే అవకాశం ఉంది. టాస్ గెలిచిన జట్టు ఫీల్డింగ్ ఎంచుకోనుంది. డ్యూ ప్రభావం నేపథ్యంలో టాస్ కీలకం కానుంది. టాస్ గెలిచిన జట్టు దాదాపు 50 శాతం మ్యాచ్ గెలిచనట్లే. అయితే పంజాబ్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్, విధ్వంసకర బ్యాటర్ గ్లేన్ మ్యాక్స్‌వెల్.. ఆర్‌సీబీపై ఎలా రాణిస్తారనేదానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.



ఈ ఇద్దరూ గతంలో ఆర్‌సీబీకి ఆడారు. మరోవైపు పంజాబ్ మాజీ ప్లేయర్.. ప్రస్తుత ఆర్‌సీబీ ఆటగాడు లియామ్ లివింగ్ స్టోన్, జితేశ్ శర్మలపై కూడా అందరి దృష్టి నెలకొంది. ఆర్‌సీబీ తమ విన్నింగ్ కాంబినేషన్‌లో ఎలాంటి మార్పులు చేయకపోవచ్చు. ఓపెనర్లుగా ఫిల్ సాల్ట్, విరాట్ కోహ్లి బరిలోకి దిగనున్నారు. ఈ ఇద్దరూ సూపర్ ఫామ్‌లో ఉన్నారు. ఈ ఇద్దరూ మరోసారి శుభారంభం అందిస్తే ఆర్‌సీబీకి తిరుగుండదు. మిడిలార్డర్ దేవదత్ పడిక్కల్, రజత్ పటీదార్, లియామ్ లివింగ్ స్టోన్, జితేశ్ శర్మ బరిలోకి దిగనున్నారు. ఈ నలుగురు మంచి ఫామ్‌లోనే ఉన్నారు. కానీ లివింగ్ స్టోన్ తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేయాల్సి ఉంది. ఫినిషర్‌గా టీమ్ డేవిడ్ సత్తా చాటుతున్నాడు. కృనాల్ పాండ్యా కూడా బ్యాట్ ఝులిపిస్తే ఆర్‌సీబీకి భారీ స్కోర్ ఖాయం. బౌలింగ్ విభాగంలో భువనేశ్వర్ కుమార్ కీలకంగా మారాడు. అతనితో పాటు జోష్ హజెల్ వుడ్, యశ్ దయాల్ పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు. హజెల్ వుడ్ కాస్త కట్టడిగా బౌలింగ్ చేయాలి. స్పిన్నర్లుగా కృనాల్ పాండ్యా, సుయాశ్ శర్మ సత్తా చాటుతున్నారు. బెంగళూరు మైదానానికి తగ్గట్లు ఏమైనా వ్యూహాత్మక మార్పులు చేస్తే తప్పా తుది జట్టులో ఎలాంటి మార్పులు జరిగే అవకాశం లేదు. మైదానంలోకి దూసుకొచ్చిన అభిమాని.. పరుగెత్తిన కోహ్లి! వీడియో”ఖీఖీలబ ఖీఅః: మైదానంలోకి దూసుకొచ్చిన అభిమాని.. పరుగెత్తిన కోహ్లి! వీడియో”ఫిల్ సాల్ట్, విరాట్ కోహ్లి, దేవదత్ పడిక్కల్, రజత్ పటీదార్, లియామ్ లివింగ్ స్టోన్, జితేష్ శర్మ, టీమ్ డేవిడ్, కృనాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్, జోష్ హజెల్‌వుడ్, యశ్ దయాల్

## అందుకే నేను బ్యాటింగ్‌కు రాలేదు: నితీష్ రాణా

ఐపీఎల్ 2025 సీజన్‌లో బుధవారం తొలి సూపర్ ఓవర్ జరిగింది. ఈ ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ రాజస్థాన్ రాయల్స్ పై విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ తరపున నితీష్ రాణా 28 బంతుల్లో 51 పరుగులు చేసి 18వ ఓవర్ వరకు క్రీజులో నిలిచాడు. నితీష్ రాణాతో పాటు యశస్వి జైస్వాల్ కూడా జట్టుకు 37 బంతుల్లో 51 పరుగులు అందించాడు. అయితే సూపర్ ఓవర్ లో బ్యాటింగ్ విషయానికి వస్తే.. కెప్టెన్ సంజు శాంసన్ రియాన్ పరాగ్, షిమ్రాన్ హెట్మెయర్‌లపై నమ్మకాన్ని ఉంచాడు. ఎఖఐ 2025: సూపర్ ఓవర్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ రికార్డుఎఖఐ 2025: సూపర్ ఓవర్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ రికార్డుకానీ సంజు శాంసన్ నిర్ణయం ఏదో విధంగా జట్టుకు హాని కలిగించింది. పరిస్థితి ఎలా ఉందంటే.. సూపర్ ఓవర్‌లో వికెట్ పడిపోయినా సంజు శాంసన్ యశస్వి జైస్వాల్ ను బ్యాటింగ్ కు పంపాడు. తద్వారా నితీష్ రాణాను మరోసారి పట్టించుకోలేదు. మ్యాచ్ ముగిసిన తర్వాత కెప్టెన్ సంజు శాంసన్ తీసుకున్న ఈ నిర్ణయంపై నితీష్ రాణా తన అభిప్రాయాన్న వ్యక్తం చేశాడు. మ్యాచ్ అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో నితీష్ రాణా ఈ విషయంపై మాట్లాడుతూ.. “సూపర్ ఓవర్లో హెట్మెయర్, రియాన్ పరాగ్‌లను బ్యాటింగ్ కు పంపించాలనేది ఎవరో ఒక్కరు తీసుకున్న నిర్ణయం కాదు. జట్టు యాజమాన్యం తీసుకున్న నిర్ణయం అది. కెప్టెన్ తో పాటు మరో ఇద్దరు సీనియర్ ఆటగాళ్లు, కోచ్‌లు అందరూ ఆలోచించి వారిని బ్యాటింగ్ కు పంపించారు. షిమ్రాన్ హెట్మెయర్ రెండు సిక్సర్లు కొట్టి ఉంటే మీరు ఈ ప్రశ్న అడిగేవారు కాదు కదా. క్రికెట్ అనేది యాజమాన్యం, సహాయక సిబ్బంది మధ్య చర్చల ఆధారంగా నిర్ణయాలు తీసుకునే ఆట. ఒక వ్యక్తి ఎప్పుడూ అలాంటి నిర్ణయాలు తీసుకోడు. అటువంటి విషయాలను చర్చించడానికి నిర్వహణ, సహాయక సిబ్బంది ఉన్నారు. నిర్ణయం మాకు అనుకూలంగా ఉంటే.. మీ ప్రశ్న వేరేలా ఉండేది. సందీప్ శర్మ సూపర్ ఓవర్‌లో బాగా బౌలింగ్ చేసి ఉంటే, ఈ ప్రశ్న తలెత్తేది కాదు. మేము ఒక్క పెద్ద షాట్ తక్కువగా ఆడాము. సూపర్ ఓవర్‌లో మేము 15 పరుగులు చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించాము.” అని నితీష్ రాణా పేర్కొన్నాడు.



## ఢిల్లీ క్యాపిటల్స్ బౌలింగ్ కోచ్‌కు జరిమాన.. కారణం ఏంటంటే



న్యూఢిల్లీ: ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు బుధవారం సూపర్ ఓవర్‌లో విక్టరీ కొట్టిన విషయం తెలిసిందే. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆ జట్టు విజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్‌లో డీసీ బౌలింగ్ కోచ్ మునాఫ్ పటేల్‌కు.. మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధించారు. అతనికి ఓ డీమెరిట్ పాయింట్ కూడా ఇచ్చారు. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని మునాఫ్ ఉల్లంఘించాడు. ఐపీఎల్‌లోని ఆర్టికల్ 2.20 ప్రకారం లెవల్ 1 నేరానికి పాల్పడినట్లు మునాఫ్ అంగీకరించినట్లు ప్రకటనలో తెలిపారు. దేని వల్ల మునాఫ్‌కు జరిమానా విధించారన్న విషయాన్ని ఆ స్టేట్‌మెంట్‌లో చెప్పలేదు. కానీ మ్యాచ్ అఫీషియల్‌తో మాజీ ఇండియన్ బౌలర్ వాగ్వాదం చేయడం వల్లే ఈ సమస్య ఉత్పన్నమైనట్లు తెలుస్తోంది. జట్టు యాజమాన్యం తీసుకున్న నిర్ణయాన్ని మైదానంలో ఉన్న తమ ప్లేయర్లకు చెప్పేందుకు ఓ ప్లేయర్‌ను పంపాలని డీసీ యోచించింది. అయితే మ్యాచ్ అధికారి అడ్డుకోవడంతో.. ఆ సమయంలో మునాఫ్ పటేల్ ఆ అఫీషియల్‌తో వాగ్వాదానికి దిగాడు. ఎంఎస్ ధోనీ నేతృత్వంలోని 2011లో వన్డే వరల్డ్‌కప్ గెలిచిన బృందంలో మునాఫ్ ఉన్నాడు. గత ఏడాది నవంబర్‌లో డీసీ బౌలింగ్ కోచ్‌గా మునాఫ్‌ను నిమించారు. జేమ్స్ హోప్స్ స్థానంలో అతన్ని తీసుకున్నారు. క్రీడా స్ఫూర్తికి వ్యతిరేకంగా ఏం జరిగినా, దానికి ఆర్టికల్ 2.20 ప్రకారం జరిమానా విధించనున్నారు.

## ఐపీఎల్‌లో హైదరాబాదీ ఫిక్సింగ్ కలకలం!.. అప్రమత్తమైన బీసీసీఐ!



హైదరాబాద్: ఐపీఎల్‌లో హైదరాబాదీ ఫిక్సింగ్ కలకలం రేపింది. సాఫీగా సాగుతున్న లీగ్‌లో హైదరాబాద్‌కు చెందిన వ్యాపారి మ్యాచ్ ఫిక్సింగ్ చేసేందుకు ప్రయత్నించినట్లు తెలిసింది. దీంతో వెంటనే అప్రమత్తమైన భారత క్రికెట్ నియంత్రణ మండలి ఐపీఎల్ ఫ్రాంచైజీ యాజమాన్యాలను, ప్లేయర్లు, కోచ్‌లు, సహాయక సిబ్బంది, వ్యాఖ్యాతలను అలర్ట్ చేసింది. హైదరాబాద్‌కు చెందిన సదరు వ్యాపారికి పంటర్లు, బుకీలతో దగ్గరి సంబంధాలు ఉండటంతో పాటు గతంలోనూ ఫిక్సింగ్ చేసిన చరిత్ర ఉన్నట్లు యాంటీ కరప్షన్ సెక్యూరిటీ యూనిటీ(ఏసీఎస్‌యూ) గుర్తించింది. ఖరీదైన బహుమతులకు తోడు బంగారు అభరణాలను ఎరగా వేస్తూ ఫిక్సింగ్ చేసే ప్రయత్నం చేసినట్లు తెలిసింది. అభిమానిగా చెలామణి అవుతూ ప్లేయర్లు బస చేసే హోటల్స్‌తో పాటు ప్రత్యేక కార్యక్రమాలకు ఆహ్వానిస్తూ ఫిక్సింగ్‌కు పాల్పడేందుకు ప్రణాళికలు చేసినట్లు సమాచారం. ఢిల్లీ: 2030లో కామన్వెల్త్ క్రీడల బిడ్‌ను దక్కించుకోవాలనే పట్టుదలతో ఉన్న భారత్‌కు కెనడా, నైజీరియా నుంచి తీవ్ర పోటీ ఎదురవుతున్నది. కెనడా, నైజీరియాతో పాటు మరో రెండు దేశాలూ ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ (ఈవోఐ) వ్యక్తం చేసినట్టు కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ వర్గాల సమాచారం. అయితే మిగిలిన రెండు దేశాల పేర్లు మాత్రం తెలియరాలేదు.

## జట్టు తీవ్ర ఇబ్బందుల్లో పడుతుందని..!

ఐపీఎల్ 2025లో భాగంగా మరో కీలక పోరుకు రంగం సిద్ధమైంది. ఆర్సీబీ వర్సెస్ పంజాబ్ కింగ్స్ తలపడేందుకు రెడీగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో పంజాబ్ కింగ్స్ కీలక పేసర్ అర్షదీప్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. పంజాబ్ జట్టుతో తన ప్రయాణం ఎలా సాగుతోంది, కెరీర్ ప్రారంభంలోనే జట్టు తనకు ఎలాంటి బాధ్యతలు అప్పగించింది, సోషల్ మీడియాలో తనపై వచ్చే ట్రోల్స్ కు తాను ఎలా ఫీల్ అవుతాడో అన్నీ చెప్పుకొచ్చాడు. ‘కాండిడ్ విత్ కింగ్స్’ అనే కార్యక్రమంలో వీటి గురించి మాట్లాడాడు. అలా అనుకుంటూ ముందుకు సాగా..తన కెరీర్ ప్రారంభ దశ నుంచే జట్టులో కీలకమైన బాధ్యతలు అందుకున్నట్లు అర్షదీప్ సింగ్ తెలిపాడు. “పంజాబ్ కింగ్స్‌కు వచ్చిన తొలి సంవత్సరం మినహా.. ఆ తర్వాత అంత నాకు నేను ఓ సీనియర్ లా భావిస్తూ కెరీర్ లో ముందుకు సాగాను. గత ఏడు సంవత్సరాలుగా ఈ జట్టుతో నాకు మంచి అనుబంధం ఏర్పడింది. తొలి ఏడాది గడిచాక.. నాకు పెద్ద బాధ్యతలు అప్పగించారని నాకు నేనే అనుకుంటూ ఆడటం ప్రారంభించాను. ఇది నన్ను ఆటగాడిగా, వ్యక్తిగా ఎదగడానికి ఎంతగానో సాయపడింది.” అని పేర్కొన్నాడు. కెరీర్ ప్రారంభంలోనే వృద్ధి చెందడం.. ఆట పట్ల తన విధానాన్ని, దృక్పథాన్ని ఎంతో మార్చిందని.. ముఖ్యంగా తీవ్ర ఒత్తిడి పరిస్థితుల్లో ఎలా ఉండాలనేది నేర్పించిందో వివరించాడు: “నా పాత్రలో వృద్ధి, కెరీర్ లో ఎదుగుదల త్వరగా వచ్చింది. దీంతో కీలక సమయాల్లో తప్పులు ఎలా చేయకుండా ఉండాలో తెలుసుకున్నాను. పక్కా ప్రణాళిక ప్రకారం పని చేయకపోతే జట్టు తీవ్ర ఇబ్బందుల్లో పడుతుందని తెలుసుకున్నాను. అందుకే తక్కువ సమయంలోనే బాధ్యతాయుతంగా మారి, నన్ను నేను సీనియర్‌గా భావించుకోవడం, వారిలా ఆలోచించడం ప్రారంభించాను.” అని చెప్పుకొచ్చాడు. సోషల్ మీడియాలో తనపై వచ్చే ట్రోల్స్‌ను తాను ఎలా స్వీకరిస్తాడో చెప్పాడు అర్షదీప్ సింగ్. “నా కెరీర్‌లో ఎన్నో ఎత్తులు, పతనాలు చూశాను. చాలా తక్కువ సమయంలోనే పెద్ద విజయాల్ని చూశాను, అలానే క్లిష్ట పరిస్థితుల్తని చూశాను. అయితే ఈ ట్రోల్స్ నాకు ఎంతో ఫన్నీగా, ఎంటర్‌టైనింగ్‌గా ఉంటాయి. వారి క్రియేటివిటీ, మీమ్స్ చూసి తెగ నవ్వుతుంటాను. ఆ మీమ్స్‌ను, మెసేజెస్‌ను సేవ్ చేసుకుని తర్వాత ఉపయోగించాలనుకునేవాడిని. కానీ ఇప్పుడు వాటిని పెద్దగా పట్టించుకోను. అయినా కూడా మీమర్స్, ట్రోలర్స్ క్రియేటివిటీ చూసి నవ్వుకుంటూ ఎంజాయ్ చేస్తుంటాను. “ అని చెప్పారు.





# సినిమా



## మామ అల్లుళ్లు 10కోట్లతో జాయింట్ వెంచర్



ఈ సెలబ్రిటీ మామా అల్లుళ్లు ముంబైను ఆనుకుని ప్రధాన ఏరియాలో 10కోట్ల ధరకు ఏడెకరాలు కొనుగోలు చేసారు. ఈ ఏడెకరాలు పదేళ్లలో 50కోట్లు పలికినా ఆశ్చర్యపోనవసరం లేదు. అభివృద్ధికి చేరువలో ఉన్న ఔట్ స్కర్ట్స్ ఇన్వెస్టిమెంట్ కావడంతో ఈ డీల్‌పై చాలా చర్చ సాగుతోంది. ఇంతకీ ఎవరీ మామా అల్లుళ్లు అంటే? వివరాల్లోకి వెళ్లాలి. భారత క్రికెటర్ కెఎల్ రాహుల్ - బాలీవుడ్ నటుడు సునీల్ శెట్టికి అల్లుడు అన్న సంగతి తెలిసిందే. శెట్టి కుమార్తె ఆథియాను రాహుల్ పెళ్లాడాడు. ఈ జంటకు ఒక బిడ్డ జన్మించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు సునీల్-రాహుల్ జోడీ సంయుక్తంగా థానే వెస్ట్‌లోని ఓవాలేలో 7 ఎకరాల భూమిని రూ.9.85 కోట్లకు కొనుగోలు చేశారు. మార్చి 2025లో నమోదైన ఈ లావాదేవీ వివరాల ప్రకారం... 30 ఎకరాల 17-గుంటల పెద్ద ప్లాట్‌లో ఈ ఏడెకరాలు భాగం అని తెలుస్తోంది. ఆస్తి రిజిస్ట్రేషన్ పత్రాలు ఈ ఒప్పందాన్ని ధృవీకరిస్తున్నాయి. రియల్ ఎస్టేట్ లో భారీ పెట్టుబడులు పెడుతూ ఆర్జిస్తున్న సెలబ్రిటీల మనస్తత్వానికి ఇది అద్దం పడుతుంది. ఈ లావాదేవీలో రూ.68.96 లక్షల స్టాంప్ డ్యూటీ, రూ.30,000 రిజిస్ట్రేషన్ ఛార్జీలు ఉన్నాయి. ఈ ఆస్తి ఘోడ్బందర్ రోడ్డు సమీపంలో థానే వెస్ట్‌లో ఉన్న ఓవాలే, ఆనంద్ నగర్, కాసర్వాడవాలి మధ్య ఉంది. ఇది ఘోడ్బందర్ రోడ్డు వెంబడి విస్తరించి ఉంది. థానే వెస్ట్‌ను తూర్పు పశ్చిమ ఎక్స్‌ప్రెస్ హైవేలకు అనుసంధానించే కీలక మార్గం. ఈ ప్రధాన స్థానం థానే, ముంబై, పశ్చిమ శివారు ప్రాంతాలలోని ప్రధాన వ్యాపార కేంద్రాలకు అనువుగా మారుతోంది. సునీల్ శెట్టి- కె.ఎల్.రాహుల్ ఎంపిక ఆ ప్రాంతంలోని భవిష్యత్ అభివృద్ధిని సూచిస్తోంది. జూలై 2024లో కె.ఎల్. రాహుల్ అతడి భార్య అతియా శెట్టి, బాంద్రాలోని పాలి హిల్‌లో రూ.20 కోట్లకు 3,350 చదరపు అడుగుల అపార్ట్‌మెంట్‌ను కొనుగోలు చేశారు. అదే సమయంలో సునీల్ శెట్టి అతడి కుమారుడు అహన్ శెట్టి ఖార్ ప్రాంతంలో రూ.8.01 కోట్లకు 1,200 చదరపు అడుగుల ఆస్తిని కొనుగోలు చేశారు కె.ఎల్.రాహుల్ భారత క్రికెట్ టీమ్ లో స్థిరమైన ఆటగాడిగా పాపులరయ్యారు. ఆథియా శెట్టి ప్రస్తుతానికి నటనకు విరామం ఇచ్చారు. సునీల్ శెట్టి సీనియర్ నటుడు, వ్యవస్థాపకుడు. 100 కి పైగా చిత్రాలలో నటించారు. భారతీయ సినిమాకు ఆయన చేసిన కృషికి ప్రతిష్ఠాత్మక రాజీవ్ గాంధీ అవార్డును అందుకున్నారు. నటనకు మించి శెట్టి ఫిట్‌నెస్, రియల్ ఎస్టేట్, హాస్పిటాలిటీ రంగాలలో తనదైన ముద్ర వేశారు. వినోద పరిశ్రమ వెలుపల భారీ బిజినెస్ లతో స్థిరపడ్డారు.


## రిలీజైన పదేళ్ల తర్వాత స్పానిష్ భాషలోకి

: ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వం వహించిన 'బాహుబలి: ది బిగినింగ్' దక్షిణ భారత సినిమాను దేశవ్యాప్తంగా ప్రజలు చూసే విధానాన్ని మార్చడమే కాకుండా, సౌత్ నుండి వచ్చే ప్రతిష్ఠాత్మక చిత్రాలకు ప్రపంచవ్యాప్త మార్కెట్ కు మార్గం సుగమం చేసింది. ప్రపంచవ్యాప్తంగా సౌత్ వెలిగిపోయేలా చేసిన సినిమా ఇది.మొదటి భాగం 2015లో విడుదలైంది. ఇది భారతీయ సినిమాను శాశ్వతంగా మార్చేసిన ఘనతను అందుకుంది. అసలు పాన్ ఇండియా అనే పదం బలంగా వేళ్లానుకున్నది ఈ సినిమా రిలీజ్ తర్వాతే. అంతకుముందు చాలా పాన్ ఇండియన్ సినిమాలు వచ్చినా వాటికి ఈ స్థాయి ప్రచారం లేదు. ఇరుగు పొరుగున కలెక్షన్లలో ఈ స్థాయి ప్రభంజనం సృష్టించలేదు. బాహుబలి చిత్రం భారతదేశం, అమెరికా, బ్రిటన్, జపాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, గల్ఫ్ లాంటి చోట్ల రిలీజ్ చేయగా గొప్ప ప్రజాదరణ పొందింది. ఆ తర్వాత ప్రభాస్ నటించిన చాలా సినిమాలు ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతున్నాయి. ఇప్పుడు 'బాహుబలి: ది బిగినింగ్' స్పానిష్-డబ్బింగ్ వెర్షన్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కి రెడీ అవుతోంది. థియేటర్లలో విడుదలైన దాదాపు 10 సంవత్సరాల తర్వాత మరో కొత్త భాషలోను



విడుదలవుతుండడం ఆసక్తిని కలిగిస్తోంది. ఇంతకాలం తర్వాత, నెట్‌ఫ్లిక్స్ అకస్మాత్తుగా స్పానిష్-డబ్బింగ్ వెర్షన్‌ను విడుదల చేయాలని నిర్ణయించుకోవడానికి కారణమేమిటీ? యూరోపియన్ మార్కెట్‌లో దక్షిణ భారత సినిమా పరిధిని విస్తరించాలనే ఆలోచన దీని వెనక పని చేస్తోందా? నెట్‌ఫ్లిక్స్ యూరోపియన్ ప్రేక్షకులకు అత్యంత అందుబాటులో ఉన్న రు ప్లాట్‌ఫామ్‌లలో ఒకటి. ఇప్పుడు తెలుగు సినిమాని నెమ్మదిగా యూరోపియన్లకు ఎక్కించే ప్రయత్నం చేస్తోందా? దీనిని అద్భుతంగా ప్రారంభించడానికి బాహుబలి: ది బిగినింగ్ కంటే మంచి మార్గం మరొకటి లేదని భావించి ఉండాలి. ఈ ఎపిక్ బ్లాక్‌బస్టర్ భారతీయ సినిమాను రీడిఫైన్ చేసింది. థియేటర్ల నుంచి దాదాపు 650 కోట్లకు పైగా వసూలు చేసింది. బాహుబలి 1 స్పానిష్ లో ఎలాంటి ఆదరణ దక్కించుకుంది? అన్నదానిని బట్టి తదుపరి బాహుబలి ది కన్ క్లూజన్ సహా చాలా ప్రభాస్ సినిమాలను నెట్ ఫ్లిక్స్ స్పానిష్ లోకి డబ్ చేసి విడుదల చేసేందుకు అవకాశం ఉంది. కేవలం స్పానిష్ మాత్రమే కాదు, ఇతర యూరోపియన్ భాషలలో కూడా ఆజానుబాహుడైన ప్రభాస్ సినిమాలను విడుదల చేయడానికి ప్రేరేపించే వీలుంది. అయితే స్పానిష్-డబ్బింగ్ వెర్షన్ 'బాహుబలి: ది బిగినింగ్' 2 గంటల 17 నిమిషాల రన్‌టైమ్‌ను కలిగి ఉంది. హిందీ, తెలుగు వెర్షన్‌లకు 2 గంటల 38 నిమిషాలు, తమిళ వెర్షన్‌కు 2 గంటల 39 నిమిషాలు నిడివి ఉంది. స్పానిష్ వెర్షన్ లో చాలా వరకూ కట్స్ చెబుతారని కూడా భావిస్తున్నారు.

## ప్రభాస్‌తో దీపిక.. పృథ్వీరాజ్‌తో కరీనా?



బాలీవుడ్ స్టార్ హీరోయిన్‌లు దిగి వస్తున్నారు. ఇటీవలి కాలంలో సౌత్ లో ఏ హీరోతో అవకాశం వచ్చినా వదులుకునేందుకు హిందీ భామలు సిద్ధంగా లేరు. మునుపటితో పోలిస్తే ఇప్పుడు ట్రెండ్ రివర్స్‌లో ఉంది. సౌత్ స్టార్లను ఉత్తరాది భామలంతా రౌండప్ చేస్తున్నారు. ఇక్కడి స్టార్లను పాన్ ఇండియా స్టార్లుగా పరిగణిస్తున్నారు. ప్రభాస్ సరసన ఇప్పటికే దీపిక పదుకొనే, దిశా పటానీ, శ్రద్ధా కపూర్ లాంటి టాప్ బాలీవుడ్ భామలు నటించారు. తదుపరి మహేష్ సరసన ప్రియాంక చోప్రా లాంటి అగ్ర కథానాయిక నటిస్తోంది. ఇంతలోనే ఇప్పుడు మరో సౌత్ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ సరసన బాలీవుడ్ అగ్ర కథానాయిక కరీనా కపూర్ ఖాన్ నటిస్తోందని తెలుస్తోంది. మేఘనా గుల్జార్ దర్శకత్వం వహిస్తున్న 'దైరా' చిత్రంలో కరీనా కపూర్ తో కలిసి పృథ్వీరాజ్ సుకుమారన్ నటించనున్నారు. దైరా క్రైమ్ థ్రిల్లర్ కథాంశం.. హారర్ ఎలిమెంట్స్ తో రక్తి కట్టించనుందని సమాచారం. దెయ్యం ఉందా లేదా? అనే ఎలిమెంట్ ని తెరపై ఆవిష్కరిస్తున్నారు. కరీనా తొలిసారిగా పృథ్వీరాజ్ తో తెరపై జతకడుతోంది. మేఘనా, అద్భుతమైన కరీనా కపూర్ ఖాన్, టీం జంగ్లీ పిక్చర్స్‌తో కలిసి పనిచేయడానికి ఉత్సాహంగా ఉంది! అని అతడు వ్యాఖ్యానించాడు. దైరా కంటే ముందు, మేఘనా గుల్జార్ పలు బ్లాక్ బస్టర్ చిత్రాలను తెరకెక్కించారు. రాజీ, చపక్, సామ్ బహదూర్ వంటి కొన్ని హార్డ్ హిట్టింగ్ సినిమాలకు మేఘనా దర్శకత్వం వహించారు. దైరా చిత్రాన్ని పాన్ ఇండియా రేంజులో ప్లాన్ చేస్తున్నారని సమాచారం. ఇటీవలే ప్రభాస్ 'సలార్' చిత్రంతో పృథ్వీరాజ్ పేరు మార్మోగింది. అలాగే అతడు బాలీవుడ్ అగ్ర హీరోల సినిమాల్లో విలన్ గా నటించాడు. ఎల్2 ఎంపురన్ తో దర్శకనటుడిగా మరోసారి అతడి పేరు మార్మోగింది. ఇలాంటి సమయంలో పృథ్వీరాజ్ మరొక హిందీ ప్రాజెక్ట్‌పై సంతకం చేసి, అదే విషయాన్ని తన సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. బెబో కరీనాతో స్క్రీన్ చేసుకోవడంపై తన ఉత్సాహాన్ని ప్రకటించాడు.



## చూడముచ్చటగా అందాల రాశి

: 'ఊహలు గుసగుసలాడే' సినిమాతో తెలుగు సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్‌గా గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ రాశి ఖన్నా. అంతకు ముందు తెలుగులో మనం, హిందీలో మద్రాస్ కేఫ్ సినిమాల్లో నటించింది. ఆ రెండు సినిమాలు పెద్దగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. కానీ 'ఊహలు గుసగుసలాడే' సినిమాతో నటిగా విమర్శకుల ప్రశంసలు దక్కించుకోవడంతో పాటు, కమర్షియల్ బ్రేక్‌ను సొంతం చేసుకుంది. దాంతో ఈ అమ్మడు తెలుగు సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్‌గా బిజీ అయింది. అందమైన ఈ అమ్మడికి టాలీవుడ్‌లో యంగ్ హీరోలకు జోడీగా వరుస సినిమాలు చేసే అవకాశం దక్కింది. అంతే కాకుండా టైర్ 2 హీరోలకు మోస్ట్ వాంటెడ్‌గా మారింది.ఒకానొక సమయంలో కాస్త బరువు ఎక్కువగా ఉన్న రాశి ఖన్నా సౌత్ ఇండస్ట్రీలో సక్సెస్‌ల కోసం, ఆఫర్ల కోసం సన్నబడింది. సహజ పద్దతిలో వర్కౌట్స్ చేస్తూ బరువు తగ్గింది. బరువు తగ్గి, సన్నగా నాజూకుగా కనిపించడం ద్వారా టాలీవుడ్‌లో మరిన్ని సినిమాలను ఈ అమ్మడు సొంతం చేసుకుంది. రాశి ఖన్నా ఈ మధ్య కాలంలో తెలుగు సినిమాల కంటే హిందీ, తమిళ్ సినిమాల్లో నటిస్తోంది. ప్రస్తుతం తెలుగు కదా అనే ఒకే ఒక సినిమాలో నటిస్తోంది. ఆ సినిమాపై చాలా ఆశలు పెట్టుకుని ఎదురు చూస్తుంది. హిందీలో ఈ అమ్మడు సినిమాలు చేసినా పెద్దగా ప్రయోజనం ఉండటం లేదు. తెలుగులో ఈమె దక్కించుకున్న విజయాలను మరే భాషలోనూ దక్కించుకోలేక పోయింది.ఎట్టకేలకు తమన్ ఓపెన్.. ఇన్‌స్టాగ్రామ్‌లో 12 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న రాశి ఖన్నా రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి తన క్యూట్ అందమైన ఫోటోను షేర్ చేసింది. చీర కట్టులో, పాపట బిల్ల పెట్టుకుని, సింపుల్ హెయిర్ స్టైల్‌తో, చేతికి గాజులు ధరించి పద్దతైన అమ్మాయిగా రాశి ఖన్నా లుక్‌తో మెస్మరైజ్ చేసింది. వావ్ అంటూ ప్రతి ఒక్కరూ ఆశ్చర్యపోయే విధంగా స్టిల్ ఇచ్చింది. అలా సైడ్‌కి చూస్తూ ఉన్న రాశి ఖన్నాను నెటిజన్స్ తెగ లైక్ చేస్తున్నారు. రాశి ఖన్నా షేర్ చేసిన కొన్ని గంటల్లోనే లక్షకు పైగా లైక్స్‌ను దక్కించుకుంది. ఈమె అందంకు ఎంతో మంది లవ్ ఈమోజీలు షేర్ చేస్తూ తమ అభిమానం పంచుకున్నారు. తెలుగులో ఈమె ఊహలు గుసగుసలాడే సినిమా తర్వాత జోరు, జిల్, శివం, బెంగాల్ టైగర్, సుప్రీమ్, హైపర్, జై లవకుశ, ఆక్సీజన్, టచ్ చేసి చూడు ఇలా వరుసగా పెద్ద సినిమాల్లో నటించడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. పలు సినిమాలు సూపర్ హిట్ కాగా కొన్ని సినిమాలు యావరేజ్ టాక్‌ను సొంతం చేసుకున్నాయి. కానీ ఈమె స్టార్ హీరోకు జోడీగా జై లవకుశలో తప్ప మరే సినిమాలో నటించే అవకాశాన్ని దక్కించుకోలేక పోయింది. నటిగా ప్రస్తుతం బిజీగా ఉన్నప్పటికీ ఇంకాస్త జోరు పెంచాల్సిన అవసరం ఉందనే అభిప్రాయంను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. ఇంత అందంగా ఉన్న రాశి ఖన్నాకు తెలుగులో మరిన్ని ఆఫర్లు రావాలని అభిమానులు కోరుకుంటున్నారు.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**